జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక :16 | పేజీలు 8 | వెల : 5 | బుధవారం 08 అక్టోబర్ 2025









## 16న మోడీ శ్రీశైలం పర్యటన ఖరారు

ఏర్పాట్లను పరిశీలించిన బిజెపి అధ్యక్షుడు మాధవ్



## స్టాక్ మార్కెట్‌లో వరుస లాభాలు

ఇంట్రాడేలో 82,309.56 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. ఆఖర్లో లాభాల స్వీకరణతో 136.63 పాయింట్ల లాభంతో 81,926.75 వద్ద ముగిసింది. నిఫ్టీ 30.65 పాయింట్ల లాభపడి 25,108.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.78గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి.



### ఆప్ నేత కేజ్రీవాల్‌కు
## ఊరట

ఢిల్లీ లోధి ఎస్టేట్‌లో టైప్ 7 బంగళా కేటాయింపు

ఢిల్లీలో మాజీ ముఖ్యమంత్రులకు ప్రభుత్వ వసతి కేటాయించే నిబంధన లేదు. దీంతో ఆయన ఆప్ రాజ్యసభ ఎంపీ అశోక్ మిత్తల్‌కు కేటాయించిన లుటియన్స్‌లోని ఫిరోజ్‌షా రోడ్డులో ఉన్న 5వ నంబరు బంగళాలో తాత్కాలికంగా ఉంటున్నారు.



# దేశాల్లో ఉన్నతవిద్యకు పావలా వడ్డీకే రుణం

అమరావతి:ట్రిపుల్ ఐటీకి ఎంపికైన బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులతో సీఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు ఫరూఖ్, సవిత తదితరులువిదేశాల్లో ఉన్నత విద్య చదవాలనుకునే విద్యార్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వరం ప్రకటించారు. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికీ పావలా వడ్డీకే బ్యాంకు రుణాలు ఇచ్చేలా కొత్త పథకాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి పరిమితీ లేకుండా, అన్ని వర్గాలకు చెందిన ఎంతమంది విద్యార్థులైనా చదువుకునే వీలుండాలని సూచించారు. దేశంలో ఐఐటీ, ఐఐఎం, నిట్ వంటి సంస్థల్లో ఉన్నతవిద్య చదివేవారికీ ఈ పథకాన్ని వర్తింపజేయాలని స్పష్టం చేశారు. 4% వడ్డీకే బ్యాంకురుణాలు ఇవ్వడంతోపాటు, దానికి ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని తెలిపారు. ఈ రుణాన్ని 14 ఏళ్లలో తిరిగి చెల్లించే వెసులుబాటు ఇస్తామని వెల్లడించారు. బీసీ విద్యార్థులకు జేఈఈ, నీట్‌లో శిక్షణ కోసం రాష్ట్రంలోని రెండు ప్రాంతాల్లో శిక్షణ కేంద్రాలను ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సోమవారం ఆయన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగ సంక్షేమశాఖలపై సమీక్షించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న వసతిగృహాల న్నింటినీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చేందుకు అధ్యయనం చేయాలని, దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు. 'దీనివల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాల్లో మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనతో పాటు ఏడాదిలోగా మరమ్మతులు పూర్తిచేయాలి. గురుకులాల్లో పరిశుభ్రమైన పరిస్థితులు ఉండేలా చూడాలి. విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యమివ్వాలి. ప్రతి పేద విద్యార్థికీ నాణ్యమైన విద్య అందించాలనేది నా సంకల్పం. అధికారులు ఇందుకోసం కృషిచేయాలి' అని స్పష్టం చేశారు.

**దేశంలో ఐఐటీ, ఐఐఎం, నిట్‌లలో చదివేవారికీ వర్తింపు**

**స్థానిక సంస్థల్లో బీసీల కోటాకు ఆటంకం లేకుండా చూడాలి**

**ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాల్లో ఏడాదిలోగా మరమ్మతులు**

**సంక్షేమ శాఖలపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు**

నసనకోట, ఆత్మకూరు బీసీ బాలికల పాఠశాలలను రూ. 2.65 కోట్లతో జూనియర్ కళాశాలగా ఉన్నతీకరించేందుకు అనుమతి.తల్లికి వందనం పథకం నుంచి పాఠశాల నిర్వహణ నిధి, మరుగుదొడ్ల నిర్వహణ నిధికి నిధుల కేటాయింపు.
అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతిగృహాల్లో సౌరవిద్యుత్తు ఉత్పత్తికి చర్యలు. అన్ని వర్గాలకూ సమన్యాయం జరిగేలా సంక్షేమ ఫలాలు
స్థానిక సంస్థల్లో బీసీలకు 34% రిజర్వేషన్లకు న్యాయపరమైన ఆటంకాలేవీ తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. వెనుకబడిన వర్గాలను ఉన్నతస్థానానికి తీసుకెళ్లాలని, ప్రభుత్వం ఈ వర్గాలపై పెద్దఎత్తున ఖర్చుపెడుతున్నా ఫలితాలు ఆశించిన స్థాయిలో రావట్లేదని పేర్కొన్నారు. ఆదరణ-3 కింద ఇచ్చే పరికరాలు ఆధునికంగా, ఆయా కులవృత్తులకు ఉపయోగకరంగా ఉండాలని స్పష్టంచేశారు. అన్ని వర్గాలకూ సమన్యాయం చేసేలా, సంక్షేమ ఫలాలు అందరికీ దక్కేలా అధికార యంత్రాంగం చూడాలని, సంతృప్తిపరచాలని సీఎం సూచించారు.ఇమామ్‌లు, మౌజమ్‌లకు బకాయిలు వెంటనే విడుదల చేయాలని స్పష్టీకరణ.
హజ్ యాత్రకు దరఖాస్తు గడువు పెంచేందుకు అవకాశం కల్పించాలని ఆదేశం.
రజకులకు గ్యాస్‌తో పనిచేసే ఇస్త్రీపెట్టెలు, రాయితీ సిలిండర్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలి. వెనుకబడిన వర్గాల ఆదాయార్జనకు కొత్త మార్గాలను అన్వేషించాలని సూచన.
మత్స్యకారులు సీవీడ్ లాంటి కొత్త ప్రత్యామ్నాయాలను ఎంచుకునేలా ప్రోత్సహించాలి.పురోగతిలో ఉన్న నెల్లూరు, ఏలూరు, కర్నూలు బీసీ భవనాల నిర్మాణం పూర్తిచేయాలి. 64 కుల కార్పొరేషన్లలో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాల్ని అధ్యయనం చేసేందుకు వర్క్‌షాప్ నిర్వహించాలి.
సమీక్ష సందర్భంగా గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సిన రూ. 1,700 కోట్లు చెల్లించకపోవడంతో విద్యార్థులే రూ. 900 కోట్లు చెల్లించారని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఇంకా యాజమాన్యాలకు సుమారు రూ. 800 కోట్లు చెల్లించాల్సి ఉందని వివరించారు.బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివి, ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.



పారదర్శకంగా ఎయిరిండియా విమాన

## ప్రమాద దర్యాప్తు

ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు: కేంద్రమంత్రి



## ఊరూరా నారావారి నాటు సారా

ములకల చెరువు ఘటనతో అడ్డంగా బుక్

కడప ఎంపి అవినాశ్ రెడ్డి విమర్శలు

## రోడ్డు మార్గం ద్వారానే జగన్ పర్యటన



**ఎవరు ఆపుతారో చూస్తాం**

**పోలీసులు భద్రత ఇవ్వకుంటే కార్యకర్తలు వస్తారు**

**మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ హెచ్చరిక**

అనకాపల్లి:రోడ్డు మార్గం ద్వారా జగన్ పర్యటన జరిగి తీరుతుందని మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఎవరు అవుతారో చూస్తాం. రోడ్డు మార్గం ద్వారానే జగన్ పర్యటన సాగి తీరుతుందన్నారు. మీరు సెక్యూరిటీ ఇవ్వలేకపోతే జగన్మోహన్ రెడ్డిని కాపాడుకునే బాధ్యత వైసీపీ కార్యకర్తలు తీసుకుంటారన్నారు. హెలికాప్టర్ కోసం పర్మిషన్ పెడితే పరిశీలిస్తామని పోలీసులు చెప్పడంపై నాకు వ్యక్తిగతంగా అనుమానాలు ఉన్నాయి. ముందు లేని అనుమతులు ఇప్పుడు ఎందుకు ఇస్తాం అంటున్నారు అనేది మా డౌట్. పోలీసులు ప్రేమలేఖలు రాయడం మానేసి జగన్మోహన్ రెడ్డికి భద్రత కల్పిస్తే సహకరిస్తాం. మెడికల్ కాలేజ్ గురించి వక్ర వ్యాఖ్యలు చేస్తున్న తాగుబోతులు, తిరుగుబోతు పెద్దలకు జగన్ గట్టిగా సమాధానం చెబుతారు' అని గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఈనెల 9వ తేదీన వైఎస్ జగన్ విశాఖ ఎయిర్‌పోర్ట్ నుంచి మాకవరపాలెం వెళ్లేందుకు సిద్ధమయ్యారు. విశాఖ నుంచి మాకవరపాలెం మెడికల్ కళాశాల వరకు వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో జన సమీకరణ చేస్తున్నారు. తమిళనాడులోని కరూర్‌లో జరిగిన ఘటన నేపథ్యంలో రోడ్డు మార్గాన వెళ్లేందుకు అనుమతి ఎస్పీ తుహీన్ సిన్హా ఇవ్వలేదు. హెలికాప్టర్ ద్వారా వెళ్లేందుకు అనుమతి కోరితే పరిశీలిస్తాం అని, మాకవరపాలెంలో హెలీపాడ్ ఏర్పాటు చేసేందుకు ఎటువంటి ఇబ్బంది లేదు అని ఎస్పీ అంటున్నారు.

## రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసు

### తెలుగు రాష్ట్రాల్లో ఐటి సోదాలు



హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఐటీ సోదాలు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణలోని 25 చోట్ల అధికారులు తనిఖీలు చేపట్టారు. రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసులో హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో పలు ట్రేడింగ్ కంపెనీలు భారీగా నగదు లావాదేవీలు జరిపినట్లు అధికారులు చెబుతున్నారు. 2024 ఎన్నికల సమయంలోనూ భారీగా నగదు విత్‌డ్రా చేసినట్లు ఐటీ శాఖ గుర్తించింది. పలు ట్రేడింగ్ కంపెనీలు పౌరసరఫరాల శాఖ నుంచి అనుమతులు పొంది పప్పు దినుసులు సరఫరా చేయకపోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలోనూ విశాఖపట్నంలో హిందుస్థాన్ ట్రేడర్స్, కర్నూలుల వీకేర్ గ్రూప్‌లో సోదాలు జరిగాయి.

# ఆర్టీసీ ఛార్జీల పెంపు దారుణం

### ప్రజలపై భారం మోపడమేనన్న కెటిఆర్

హైదరాబాద్: తెలంగాణలో ఆర్టీసీ బస్సు చార్జీల పెంపుపై రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రభుత్వ నిర్ణయంపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజల ఆర్థిక స్థితిని పట్టించుకోకుండా ప్రభుత్వం చార్జీలు పెంచడం అన్యాయం అని ఆయన విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోందని, కానీ అదే సమయంలో పురుషులు, విద్యార్థులపై అదనపు భారాన్ని మోపుతోందని కేటీఆర్ మండిపడ్డారు. ఇంట్లో ఒక మహిళ ఉచితంగా ప్రయాణం చేస్తే, కుటుంబంలోని మిగిలిన సభ్యులందరికీ రెండింతలు చార్జీలు కట్టాల్సి వస్తోంది. దీంతో ఒక కుటుంబానికి నెలకు కనీసం ఇరవై రూపాయల వరకు అదనపు భారం పడుతోంది. ఈ విషయం ఇప్పుడు ప్రతి తెలంగాణ కుటుంబానికీ అర్థమైందని ఆయన అన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే పథకం ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రారంభించినట్టు ప్రభుత్వం చెబుతుందేమో కానీ, వాస్తవానికి ఇది ఆర్థిక సమతుల్యతను దెబ్బతీసే నిర్ణయమని వ్యాఖ్యానించారు. ఆర్టీసీ ఇప్పటికే ఆర్థికంగా కష్టాల్లో ఉన్న సమయంలో ఈ విధంగా వసూళ్లను పెంచడం ప్రజలపై నేరుగా భారం మోపడం అవుతుందని ఆయన అన్నారు.



ఆర్టీసీని బలోపేతం చేయాలనే ఉద్దేశం ఉన్నా, అది ప్రజల వెన్నుపైన భారం మోపడం ద్వారా సాధ్యం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తన ఆర్థిక లోటును పూడ్చుకునేందుకు ప్రయాణికులను బలితీసుకుంటోందని ఆయన ఆరోపించారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం మానేసి, ప్రచారపరమైన పథకాల పేరుతో బడ్జెట్ నష్టాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ప్రజలతో మోసం చేయడమేనని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కూడా ఈ అంశంపై ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, చార్జీల పెంపును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల జీవన వ్యయాలు ఇప్పటికే పెరిగిపోయాయని, ఇలాంటి చర్యలు సాధారణ కుటుంబాలపై మరింత భారం మోపుతాయని వారు పేర్కొన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలతో ఆర్టీసీ చార్జీల పెంపు అంశం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చావిషయంగా మారింది.



## పత్తి రైతులకు అండగా ఉంటాం

సిసిఐకి మాత్రమే పంటలను అమ్ముకోవాలి

కేంద్రమంత్రి గిరిరాజ్‌తో కిషన్ రెడ్డి చర్చలు


# స్టాక్ మార్కెట్‌లో వరుస లాభాలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు సూచీలకు బలాన్ని ఇచ్చాయి. క్యూ2 ఫలితాల సీజన్ ప్రారంభం వేళ ప్రాఫిట్ బుకింగ్ కనిపించింది. ఈ కారణంగా సూచీలు స్వల్ప లాభాలకే పరిమితమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 81,883.95 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,790.12) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,309.56 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. ఆఖర్లో లాభాల స్వీకరణతో 136.63 పాయింట్ల లాభంతో 81,926.75 వద్ద ముగిసింది. నిఫ్టీ 30.65 పాయింట్ల లాభపడి 25,108.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.78గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, టాటా మోటార్స్, ట్రెంట్, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ షేర్లు ప్రధానంగా నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.34 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3957 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# ఆప్ నేత కేజ్రీవాల్‌కు ఊరట

## ఢిల్లీ లోధి ఎస్టేట్‌లో టైప్ 7 బంగళా కేటాయింపు



న్యూఢిల్లీ: ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కేంద్రం ఎట్టకేలకు అధికారిక నివాసం కేటాయించింది. ఇకపై 95, లోధి ఎస్టేట్‌లో టైప్ 7 బంగళాలో ఆయన ఉండనున్నారు. ఢిల్లీ ఎన్నికల్లో ఓటమి అనంతరం గత ఏడాది అక్టోబరులో ఆయన సీఎం అధికారిక నివాసాన్ని ఖాళీ చేసిన విషయం తెలిసిందే. అయితే.. ఢిల్లీలో మాజీ ముఖ్యమంత్రులకు ప్రభుత్వ వసతి కేటాయించే నిబంధన లేదు. దీంతో ఆయన ఆప్ రాజ్యసభ ఎంపీ అశోక్ మిత్తల్‌కు కేటాయించిన లుటియన్స్‌లోని ఫిరోజ్‌షా రోడ్డులో ఉన్న 5వ నంబరు బంగళాలో తాత్కాలికంగా ఉంటున్నారు. ఈక్రమంలోనే గుర్తింపుపొందిన జాతీయ పార్టీ అధ్యక్షుడిగా కేజ్రీవాల్ కు తగిన నివాసం కేటాయించాలంటూ ఆప్ న్యాయపోరాటం చేసింది. ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు కేంద్రం నూతన బంగళాను కేటాయించింది. బీఎస్పీ అధినేత్రి మాయావతి గతంలో నివసించిన 35, లోధి ఎస్టేట్‌లోని బంగళాను ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆప్ కోరింది. కానీ, దాన్ని జులైలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరికి కేటాయించింది. కేజ్రీవాల్‌కు ఇప్పుడు కొత్తగా కేటాయించిన ఇంట్లో గతంలో భాజపా నేత, జాతీయ మైనారిటీ కమిషన్ మాజీ ఛైర్మన్ ఇక్బాల్ సింగ్ లాల్‌పుర ఉండేవారు. నూతన నివాసాన్ని కేజ్రీవాల్ దంపతులు ఇప్పటికే పరిశీలించినట్లు సమాచారం. పక్కనే ఉన్న 97వ భవనంలో ప్రస్తుతం కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ ఉంటున్నారు. ఇదిలాఉండగా.. సీఎంగా ఉన్నప్పుడు సివిల్ లైన్స్ ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్డులోని ఆరో నంబరు బంగళాను కేజ్రీవాల్ అధికార నివాసంగా ఉపయోగించేవారు. ఆ సమయంలో దానికి అనేక హంగులు చేసి పునర్నిర్మించారు. ఇందులో ఎంతో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ.. 'శీష్ మహల్ (అద్దాల మేడ)'గా భాజపా విమర్శలు గుప్పించింది. ఎన్నికల్లో ప్రచారాస్త్రంగా మలచుకుంది. ఇప్పుడు ఈ భవనాన్ని ప్రభుత్వ గెస్ట్‌హౌస్‌గా మార్చాలని ఢిల్లీ లోని భాజపా ప్రభుత్వం యోచిస్తోంది.

# పారదర్శకంగా ఎయిరిండియా విమాన ప్రమాద దర్యాప్తు

**ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు: కేంద్రమంత్రి**



న్యూఢిల్లీ: అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిరిండియా విమాన ప్రమాదంపై నిష్పక్షపాత దర్యాప్తు సాగుతోందని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. దర్యాప్తుపై వస్తోన్న ఆందోళనలను రామ్మోహన్ నాయుడు తోసిపుచ్చారు. దర్యాప్తులో ఎటువంటి అవకతవకలు జరగడం లేదని.. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరుగుతోందన్నారు. విమాన ప్రమాదంపై 'ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ఇచ్చిన ప్రాథమిక నివేదికపై విమర్శల నేపథ్యంలో కేంద్ర మంత్రి ఇలా స్పందించారు. విమాన ప్రమాదాల వ్యవహారాలను చూసే బాధ్యత ఏఏఐబీది. కేవలం వాస్తవాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. ఎవరి ప్రభావం దీనిపై ఉండదు. నిబంధనల ప్రకారం.. పారదర్శకంగా, స్వతంత్ర పద్ధతిలో దర్యాప్తు జరుగుతోంది. ప్రాథమిక నివేదికపై వ్యాఖ్యలు చేయడం తొందరపాటే అవుతుంది. అసలేం జరిగిందనే విషయంపై స్పష్టత రావాలంటే తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడాల్సిందేనని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఢిల్లీలో ఓ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో

పాల్గొన్న ఆయన.. విలేకరులతో మాట్లాడారు. దేశంలోని అన్ని బోయింగ్ 787 విమానాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని, ఎలక్ట్రికల్ వ్యవస్థల పనితీరుపై దర్యాప్తు చేపట్టాలని కోరుతూ 'ది ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్(ఎఫ్ఐపీ)' ఇటీవల డీజీసీఏకు లేఖ కూడా రాసిన విషయం తెలిసిందే. బోయింగ్ విమానాల్లోని భద్రత ప్రమాణాలపై గతంలోనూ తాము ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని అందులో గుర్తు చేసింది. ఈ క్రమంలోనే పౌర విమానయాన శాఖ మంత్రి క్లారిటీ ఇచ్చారు.

# పొన్నం,అడ్లూరి మధ్య వ్యవహారం

**పరస్పర విమర్శలతో వేడెక్కిన రాజకీయం**

**సమన్వయంతో కలసి ముందుకు వెళ్లాలన్న పిసిసి చీఫ్**

**కాంగ్రెస్ అగ్రనేతలను కలిసి ఫిర్యాదు చేస్తానన్న అడ్లూరి**



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. మంత్రి పొన్నం వ్యాఖ్యలపై తాజాగా, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పందిస్తూ.. ఓ వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన పొరపాటును ఒప్పుకొని క్షమాపణ చెబితే పొన్నంకు గౌరవంగా ఉంటుందన్నారు. మాదిగలు అంటే మీకు అంత చిన్న చూపా, అని సీరియస్ అయ్యారు. అన్న మాటను సమర్థించుకుని ఇప్పటి వరకు రియాక్ట్ కాకుండా ఉన్నావంటే ఈ విషయం నీ విజ్ఞతకే వదిలేస్తున్నాను అని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. సహచర మంత్రిని, ఎస్సీ సామాజిక వర్గం నేతను ఆ మాట అంటుంటే చూస్తూ ఉంటావా అని మంత్రి వివేక్ వెంకటస్వామిని మంత్రి లక్ష్మణ్ కుమార్ నిలదీశారు. ఇక, మంత్రి పొన్నం ప్రభాకర్–అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎపిసోడ్ పై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ రంగ ప్రవేశం చేశారు. ఇద్దరు మంత్రులకు ఫోన్ చేసి ఇరువురు సంయమనం పాటించాలని చెప్పినట్లు సమాచారం. అడ్లూరినీ ఉద్దేశించి పొన్నం కామెంట్స్ చేశారని ప్రచారం.. అడ్లూరిని ఉద్దేశించి మాట్లాడలేదని పొన్నం వివరణ ఇచ్చారు. పొన్నం కామెంట్స్‌ని తప్పు పట్టిన మంత్రి శ్రీధర్ బాబు.. పార్టీకి, ప్రభుత్వానికి ఇది మంచిది కాదంటూ శ్రీధర్ బాబు హితవు పలికారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మనస్పర్థలపై పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ స్పందించారు. ఈ మేరకు మీడియం సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మహేష్ గౌడ్ ఫోన్ చేశారు. ఇద్దరు సమన్వయంతో కలిసి పని చేసుకోవాలని మహేష్ గౌడ్ సూచించారు. పొన్నం ప్రభాకర్ లాగా అహంకారంగా మాట్లాడటం తనకురాదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. మంత్రి వివేక్ లాగా తన దగ్గర డబ్బులు లేవని స్పష్టం చేశారు. తాను మంత్రి కావడం, ఆ సామాజిక వర్గంలో పుట్టడం తన తప్పా.. అని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో సోనియా, రాహుల్, ఖర్గే, మీనాక్షిని కలుస్తానని వివరించారు. తాను కుర్చీలో కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోతున్నారని చెప్పారు. తాను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం తాను ఆదిలాబాద్ పర్యటనలో ఉన్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు వచ్చిన వెంటనే కాంగ్రెస్ నేతలను కలుస్తానని అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు. తాను మాదిగ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని కాబట్టే మంత్రి పదవి వచ్చిందని అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. నేను మంత్రి కావడం.. మా సామాజికవర్గంలో పుట్టడం తప్పా? అని ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. అయితే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యలపై తాను స్పందించనని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అడ్లూరి

లక్ష్మణ్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. పీసీసీ అధ్యక్షుడు నాతో మాట్లాడారు.. అదే ఫైనల్. రహ్మత్‌నగర్ భేటీలో ఏం జరిగిందో ఆయనకు వివరించా. అడ్లూరి వ్యాఖ్యలపై నేను స్పందించను. పార్టీ పరంగా మాకు మహేశ్ గౌడ్ ఆదేశాలు శిరోధార్యం అని అన్నారు.

# ఊరూరా నారావారి నాటు సారా



అమరావతి:నకిలీ మద్యం వ్యవహారంపై కూటమి సర్కార్‌పై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.. నారావారి సారా ఏ స్థాయిలో అమ్ముతున్నారో ఇట్టే అర్థమయిపోతోందని మండిపడ్డారు. రాయలసీమ, కోస్తా ఆంధ్రాలో నకిలీ మద్యం కంపెనీలను ఏర్పాటు చేసి.. నారావారి ఎన్ బ్రాండ్ తో ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారన్న ఆయన.. మొలకలచెరువులో ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి నకిలీ మద్యం సీజ్ చేశారని.. దీంతో టీడీపీ అడ్డంగాదొరికి పోయిందన్నారు. మొలకలచెరువులో తయారు చేస్తున్న మద్యాన్ని రాయలసీమకు మళ్లిస్తూ కృష్ణా జిల్లాలో తయారు చేస్తున్న నకిలీ మద్యాన్ని కోస్తాంధ్రకు తరలిస్తూ.. కోట్ల దండుకున్నారని.. ఇప్పటి వరకు 5,280 కోట్ల రూపాయల విలువైన అమ్మకాలు జరిగాయని అన్నారు.. ఇక, రాష్ట్రవ్యాప్తంగా 48 కోట్ల క్వార్టర్ బాటిళ్ల కేసులు అమ్ముడయ్యాయి అన్నారు అవినాష్ రెడ్డి.. ఏడాది కాలంలోనే ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ లేకుండా నకిలీ మద్యం అమ్మకాలు చేస్తున్నారు.. 5280 కోట్ల కుంభకోణానికి తెర లేపి, ఆధారాలతో సహా అడ్డంగా దొరికిపోయినా.. ఈ ప్రభుత్వంకు చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు.. ఇలాంటి ప్రభుత్వానికా మనం ఓటు వేశామని ప్రజలు భాధపడుతు, పచ్చాత్తాపపడుతున్నారని తెలిపారు.. నారావారి ఎన్ బ్రాండ్ సారాను అమ్మడం అంటే ప్రజల బలహీనత సొమ్ము చేసుకొని దెబ్బకొట్టారని ఆరోపించారు.. చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ తప్పు కప్పిపుచ్చుకోలేనిదిని, దీనికి భవిష్యత్తులో భారీ మూల్యం చల్లించుకోక తప్పదని జోస్యం చెప్పారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి నకిలీ మద్యంతో సంబంధం లేదని తయారీదారుడు విడుదల చేసిన వీడియో చూస్తే ఇంకా అనుమానాలు బలపడుతున్నాయని అన్నారు. నిందితులను తప్పించడానికి అగ్ర నాయకత్వం కృషి చేస్తుందని వైఎస్ అవినాష్‌రెడ్డి ఆరోపించారు ..

# 16న మోడీ శ్రీశైలం పర్యటన ఖరారు



ఏర్పాట్లను పరిశీలించిన బిజెపి అధ్యక్షుడు మాధవ్

నంద్యాల:ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16న శ్రీశైలం క్షేత్ర పర్యటన ఖరారైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తెలిపారు. శ్రీశైలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోది పర్యటించే ప్రదేశాలైన ఛత్రపతి శివాజి స్ఫూర్తి కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించినట్లు చెప్పారు. మంగళవారం శివాజి రాజదర్బార్, శివాజి ధ్యానమందిరం ఏర్పాట్లను ఎంపీ బైరెడ్డి శబరి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పరిశీలించారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ.. సరళీకృత జీఎస్టీ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమానికి ఈనెల 16న కర్నూలులో ప్రధాని మోదీ పాల్గొంటారని తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ మొదటిసారిగా శ్రీశైలం రావడం శుభ పరిణామమని అన్నారు. ప్రధాని శ్రీశైలం పర్యటనతో క్షేత్ర వైభవం మరింత పెరుగుతుందన్నారు. శ్రీశైలం ప్రాంతం యొక్క విశిష్టత టూరిజం అభివృద్ధి ఈ ప్రాంతం యొక్క విశేషాలు ప్రపంచానికి తెలిసే అవకాశం ఉందని చెప్పారు. శ్రీశైలం మల్లన్న దర్శనం అనంతరం శివాజి స్ఫూర్తి కేంద్రానికి ప్రధాన మంత్రి మోదీ చేరుకుంటారని మాధవ్ పేర్కొన్నారు.

# పత్తి రైతులకు అండగా ఉంటాం

న్యూఢిల్లీ:పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి భరోసా కల్పించారు. అన్నదాతలు తక్కువ ధరకు పత్తిని బయట అమ్మవద్దని.. ఆలస్యమైన సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి పంటని అమ్మాలని సూచించారు. 12 శాతం కంటే తక్కువ తేమ ఉన్న కాటన్ కార్పొరేషన్ కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పంటని అమ్మడానికి 122 పత్తి కొనుగోలు కేంద్రాలు ఉంటాయని.. ఎవరైనా

రైతులను మోసం చేస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తరపున రైతులకు అండగా ఉంటామని మాటిచ్చారు. పత్తిని చివరి వరకు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి చర్చించారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌కి విజ్ఞాపనలు అందజేశారు కిషన్‌రెడ్డి. పత్తిలో తేమ 12 శాతం మించకుండా ఉండాలని సూచించారు. కాటన్ కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. 122 సెంటర్లలో పత్తి కొనుగోలు జరుగుతోందని తెలిపారు. తేమశాతం కొలిచే మిషన్లు కొనుగోలు కేంద్రాల్లో ఉంటాయని వెల్లడించారు. రైతులకు అండగా 122 సెంటర్లలోని కమిటీలు ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర జోలి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ని తాను కలిశానని తెలిపారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలను వివరించానని పేర్కొన్నారు. తెలంగాణలో కేవలం పత్తి కొనుగోలు ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.65 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. తెలంగాణలో మౌలిక వసతులు పెంచాలని సూచించారు. కాటన్ ఉత్పత్తి కేంద్రాలు పెంచాలని దిశానిర్దేశర చేశారు. మహారాష్ట్ర కోలలో హై డెన్సిటీ ఎ÷–లాంటేషన్ చేస్తున్నారని, తెలంగాణలో ఎందుకు చేయడం లేదని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తనను అడుగుతున్నారని చెప్పుకొచ్చారు. రైతుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. పత్తిలో తేమశాతం తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సూచించారు కిషన్‌రెడ్డి.

రైతుల్లో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన తీసుకురావాలని కోరారు. అందరూ ఒకేసారి పత్తిని జిన్నింగ్ మిల్స్‌కి తీసుకురావడంతో పంట కొనుగోలు చేయడంలో ఇబ్బంది ఏర్పడుతోందని వివరించారు. ఆన్‌లైన్‌లో ముందస్తుగానే పత్తిని ఏరోజు తీసుకువస్తారనేది రిజిస్టర్ చేసుకుంటే సమస్య ఉండదని చెప్పుకొచ్చారు. సీసీఐ నుంచి నేరుగా రైతుల ఖాతాకు డబ్బు వెళుతుందని స్పష్టం చేశారు. ఇతర దేశాల్లో కాటన్ రేటు తక్కువగా ఉందని తెలిపారు. ఉపాధి హామీ నిధులని పత్తిలో తేమ తగ్గించేందుకు రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేయాలని సూచించారు. మహారాష్ట్ర అకోలాలో హై డెన్సిటీ ఎ÷–లాంటేషన్ ద్వారా ఉత్పత్తి పెరిగి రైతుల ఆదాయం పెరుగుతోందని తెలిపారు.

# కొమురం భీమ్ ఆశయసాధనకు కృషి

హైదరాబాద్: ఆదివాసీల అభివృద్ధితోనే కొమరం భీం ఆశయాలు నెరవేరుతాయని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. ఆయన ఆశయాల కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఐటీడీఏ ఏర్పాటులోనూ కొమరం భీం స్ఫూర్తి ఉందన్నారు. ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీం వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్‌పై ఆ మహనీయుడు విగ్రహానికి మంత్రి సీతక్క పూలమాలవేసి ఘన నివాళులు

అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొమరం భీం వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని.. దానికి అనుగుణంగా ప్రత్యేక జీవో ఇచ్చామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆ మహానాయకుడి వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. కొమరం భీం పోరాటం.. ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటమని చెప్పుకొచ్చారు. మా గుడాల్లో మా రాజ్యం కావాలని మా అడవుల మీద మాకు హక్కు ఉండాలని పోరాటం చేశారని గుర్తు చేశారు. వారి పోరాటాల ఫలితంగానే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, తొలి ప్రధాని నెహ్రూ ఆదివాసి గిరిజనులకు రాజ్యాంగంలో ప్రత్యేక రక్షణలు కల్పించారని తెలిపారు. కొమరం భీం స్ఫూర్తితో గిరిజన మంత్రిత్వ శాఖ ఏర్పాటు అయ్యిందని వెల్లడించారు. రాజ్యాంగంలో ఈశాన్య రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి కల్పించారన్నారు. మైదాన ప్రాంత రాష్ట్రాల్లోని ఆదివాసీల పరిరక్షణ కోసం షెడ్యూల్ 5ను రాజ్యాంగంలో చేర్చారని చెప్పారు.

# స్థానిక ఎన్నికల్లో పోటీకి మల్లన్న సిద్ధం



హైదరాబాద్: తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్థానిక ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బిసిలకు రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పడ్డ ఈ పార్టీ రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ పార్టీ గుర్తింపు, పార్టీ గుర్తుపై హైకోర్టులో మల్లన్న పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పించాలని పిటిషనర్ నవీన్ కోరారు. ఈ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ అభ్యర్థనను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

కాగా.. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు, రాజ్యాధికారం లక్ష్యంగా ఇటీవల తెలంగాణ రాజ్యాధికార పార్టీని తీన్మార్ మల్లన్న స్థాపించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 17న తాజ్ కృష్ణ హోటల్‌లో పార్టీని స్థాపించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో రూపొందించారు. జెండా మధ్యలో పిడికిలి బిగించిన చేయితో పాటు కార్మిక చక్రం, వరి కంకులు ఉన్నాయి. జెండాపై భాగంలో ఆత్మగౌరవం, అధికారం, వాటా నినాదాలను రాశారు. పిడికిలి కింది భాగంలో పార్టీ పేరును ముద్రించారు.

అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని న్యాయస్థానాన్ని మల్లన్న కోరడం.. చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో... మల్లన్నకుఎన్నికల సంఘం ఎలాంటి గుర్తును కేటాయిస్తుందో అన్న ఆసక్తి పెరిగింది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## కొత్త రిజర్వాయర్ల ఏర్పాటుపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి.

ఉదయం న్యూస్ వనపర్తి.



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో ప్రత్యేక సమావేశం .గొల్లపల్లి రిజర్వాయర్ ఏర్పాటు బుద్దారం స్టేజ్ 2 రిజర్వాయర్.ఘనపసముద్రం రిజర్వాయర్ ల్యాండ్ ఎక్వేషన్ నిధుల మంజూరు గురించి చర్చించిన ఎమ్మెల్య.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వనపర్తి నియోజకవర్గ పరిధిలో నిర్మాణం చేపట్టబోయే పలు రిజర్వాయర్ లపై సుదీర్ఘంగా చర్చించారు.నూతనంగా నిర్మించబోయే గొల్లపల్లి రిజర్వాయర్, బుద్ధారం స్టేజ్ 2 రిజర్వాయర్ నిర్మాణాలను చేపడితే నియోజకవర్గం పరిధిలో భవిష్యత్ తరాలకు సైతం సాగునీటి ఎద్దడి ఉండదని ఎమ్మెల్యే అభ్యర్థించారు.ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.అదేవిధంగా ఖిల్లా ఘనపురం మండలంలోని ఘనపసముద్రం రిజర్వాయర్ ఏర్పాటు లో భూములు కోల్పోయిన అన్నదాతలకు వెంటనే నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కోరడంతో స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే రైతులకు నష్టపరిహారం మంజూరు చేయనున్నట్లు తెలిపారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వనపర్తి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రామాయణ మహాకావ్యంతో ధర్మ మార్గాన్ని చూపిన మహనీయులు వాల్మీకి మహర్షి జిల్లా ఎస్పీరావుల గిరిధర్ ఐపీఎస్.,

ఉదయం న్యూస్ వనపర్తి




నీతి మార్గంలో నడవడమే వాల్మీకి మహర్షి కి మనం ఇచ్చే నిజమైన నివాళి "మహర్షి వాల్మీకి జీవితం ప్రతి మనిషిలో మార్పుకు ప్రేరణ:సంస్కృత సాహిత్యంలో అత్యంత ప్రసిద్ధ కవి, రామాయణం మహాకావ్య రచయిత "ఆదికవి" వాల్మీకి మహర్షి ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్. అన్నారు. మంగళవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్.మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మనిషి జీవనానికి మార్గదర్శక గ్రంథమని, ఆయన చూపిన సత్యం, ధర్మం, కర్తవ్య మార్గాలు నేటి సమాజానికి కూడా ప్రేరణ కలిగిస్తాయని మహర్షి వాల్మీకి తొలుత దొంగగా జీవనం సాగించినప్పటికీ, తన గురువు బోధనల ద్వారా ప్రేరణ పొంది, పశ్చాత్తాపంతో సద్గుణమార్గం వైపు మళ్లారు. ఆత్మశోధన ద్వారా మహానుభావుడిగా మారి, మనందరికీ ఆదర్శప్రాయమైన రామాయణం అనే గ్రంథాన్ని రచించారని అన్నారు.మన మనసు మారితే ఎవరైనా మహానుభావులుగా ఎదగగలరని తెలిపారు. ఆయన చూపిన సత్యం, ధర్మం, నీతి మార్గాల్లో నడుచుకుంటూ సమాజానికి సేవ చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.నీతి మార్గంలో నడవడమే వాల్మీకి మహర్షి కి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరావు, కార్యాలయం ఏవో, సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్ ,జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం రాజన్న ఆలయ విస్తరణ పనులు పూర్తి చేయాలి:

జిల్లా కలెక్టర్ ఎం. హరిత

వేములవాడ ప్రతినిధి, ఉదయం న్యూస్







వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధిపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష.భీమేశ్వర ఆలయంలో అభివృద్ధి పరిశీలన:వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు.ముందుగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కలెక్టర్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు కలెక్టర్ కు ఆశీర్వచనం చేశారు. వారికి ఆలయ ఈఓ రమాదేవి ప్రసాదం అందజేశారు. ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న కట్టడాల కూల్చివేత పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధిపై ఆలయ అతిథి గృహంలో వీటీఏడీఏ, ఆలయ అధికారులు, అర్చకులు, ఆర్ అండ్ బీ, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఆలయ విస్తరణ, అభివృద్ధిపై రూపొందించిన నమూనాను కలెక్టర్ కు క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి విపులంగా వివరించారు. ప్రస్తుతం ఉన్న భవనాల కూల్చివేత పనులు, ప్రణాళిక ప్రకారం చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. హరిత మాట్లాడారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు వీటీఏడీఏ ఆద్వర్యంలో శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఆలయ విస్తరణకు పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రోజూ వారీగా చేపట్టే పనుల వివరాలు ఇవ్వాలని సూచించారు. నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రతి రోజూ ముఖ్యమేనని, ఒక్కరోజు కూడా వృథా చేయకుండా పనులు కొనసాగించాలని తెలిపారు.వచ్చే మేడారం సమ్మక్క- సారలమ్మ జాతరకు ముందు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెలలో శృంగేరి పీఠాధిపతులు రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.
సాధ్యాసాధ్యాలను పరిశీలించి పనులు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.భీమేశ్వర ఆలయంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన:భీమేశ్వర ఆలయంలో భక్తుల సౌకర్యార్థం అభిషేకం, అన్న పూజ, కోడె క్యూలైన్లో, కౌంటర్స్, ప్రసాదం తయారీ విభాగం,నిత్య కళ్యాణము, సత్యనారాయణ వ్రతం మండపంతోపాటు పలు ప్రదేశాలను ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. సమావేశంలో ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఆలయ ఈఓ ఎల్.రమాదేవి, క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, ఆర్%డ%బీ ఈఈ నరసింహ చారి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, వీటీఏడీఏ సెక్రటరీ అన్సార్, ఆలయ అర్చకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ఎప్పుడూ ఎవరినీ పనికి రాని వారిగా పరిగణించవద్దు:

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




ఎందుకంటే చెడిపోయిన గడియారం కూడా రోజుకు రెండు సార్లు సరైన సమయం సూచిస్తుంది.
ఎప్పుడూ ఇతరుల తప్పులను అన్వేషించే వ్యక్తి అందమైన పుష్పాల పరిమళాలను వదిలి..పుండు మీద వాలే ఈగ లాంటి వాడు.
పేదరికం దరి చేరినప్పుడు ఆప్తమిత్రులు కూడ దూరమైతారు అదే ధనవంతులైనప్పుడు తెలియని వారు కూడ మిత్రులవుతారు.
ఒక్క సారి నవ్వుతూ చూడు ప్రపంచంలో ఉండే అందాలన్నీ నీ సొంతమవ్వుతాయి కానీ తడిసిన కనురెప్పల తో చూస్తే అద్దం కూడ మసక బారి కనిపిస్తుంది.
తొందరగా దొరికేది ఏదైనా ఎక్కువకాలం మన్నదు. ఎక్కువకాలం మన్నేది అంత తొందరగా దొరకదు.
జీవితంలో వచ్చే చెడు రోజులు కూడా మన మంచి కొరకే అనుకోవాలి, అప్పుడే తెలుస్తుంది మనకు నిజమైన స్నేహితులు ఎవరైనది.
మనిషికి రోగాలు కుందేలు లాగా వస్తాయి తాబేలు లాగా వెళ్తాయి..కానీ డబ్బులు తాబేలు లాగ వస్తాయి కుందేలు లాగా వెళ్తాయి.
చిన్న చిన్న మాటల్లో. చిన్న చిన్న పనుల్లో ఆనందాన్ని వెతకటం అలవాటు చేసుకోవాలి. ఎందుకంటే పెద్ద పెద్ద మాటలు ప్రశంసలు, అవకాశాలు జీవితంలో చాలా అరుదుగా చోటు చేసుకుంటాయి.
జీవితం నాకు ఏమి ఇవ్వలేదని బాధపడకు ఎందుకంటే నీకు జీవించే అవకాశం ఇచ్చింది.
నిత్యము ఎదురయ్యే అపజయాలను చూసి నిరాశ చెందకు, ఒక్కోసారి తాళంచెవి గుచ్చంలో ఉండే ఆఖరి తాళంచెవి తాళం తెరుస్తుందని గమనించు.
ఈ సమాజంలో నేను ఒక్కడిని ఏంచేయగలనని ప్రతి మనిషి నిరాశ చెందుతుంటాడు కానీ, ఒక్క సారి తలపైకి ఎత్తి చూడు ప్రపంచానికి వెలుగునిచ్చే సూర్యుడు కూడ ఒక్కడేనని.
బంధువులు ఎంత చెడ్డ వారైనా సరే వదులుకోవద్దు ఎందుకంటే మురికి నీరు దప్పిక తీర్చలేక పోయిన కనీసం అగ్గి మంటలు ఆర్పటానికి పనికి వస్తాయి.
నమ్మక ద్రోహి స్నేహితునికన్నా దురాశపరుడైన సన్నిహితుడు మిన్న. మట్టితో చేసిన మనుషులు కాగితాల కు అమ్ముడు పోతారు.
మనిషి గా మనసు నొప్పించకుండా మాట్లాడటం రాక పోతే, మౌనంగా ఉండటమే ఉత్తమం.
కష్టాల్లో ఉన్నప్పుడు మిత్రులు దూరమైనారని బాధపడకు ఎందుకంటే నీవు ఒక్కనివే వాటిని జయించగలవని వారు నమ్మినందుకు నువ్వు సంతోషించు.
మర్యాద లేని ధనవంతు కన్నా మంచి మానవత్వం ఉన్న పేద మిన్న.
జీవితంలో హెచ్చుతగ్గులు రావటం కూడ మనమంచి కోసమే అనుకోవాలి, ఎందుకంటే ఈసీజీ లొ వచ్చే సరళరేఖ మృత్యువును సూచిస్తుంది.
ఈ రోజుల్లో సంబంధాలు రొట్టె తొ సమానమైనవి ఎందుకంటే కొద్దిగా మంట ఎక్కువైందో లేదో రొట్టె మాడి మసి కావటం ఖాయం.
జీవితంలో మంచి వారి కోసం అన్వేషించ వద్దు, ముందు నీవు మంచిగా మారు బహుశా నిన్ను కలిసే వ్యక్తికి మంచి మనిషి అన్వేషణ నీ ద్వారా పూర్తి కావచ్చు.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.



## భౌతికకాయానికి నివాళులుఅర్పించిన మాజీ మంత్రి.

ఉదయం న్యూస్ వనపర్తి.

అడ్డాకుల మండలం చిన్నమునగల చెడు గ్రామానికి చెందిన ఉద్యమకారుడు రామున్ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు.వెంటనే విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి . నేడు వారి స్వగృహానికి వెళ్లి,ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం, బిఅంతక్రియల ఖర్చులకు నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.
మాజీ మంత్రివెంట మాజీ జెడ్పీటిసి రఘుపతి రెడ్డి, వేణు యాదవ్, మాజీ ఎంపిటిసిలు గణేష్, చంద్రయ్య, శ్రీధర్, చంద్రమోహన్ రెడ్డి, చిన్న మునగల చెడు, గ్రామా, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు ఉన్నారు..

## ఏవి సేవలు మరువలేనివి: సూర్యనారాయణ రెడ్డి

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



ఆళ్లగడ్డ పట్టణంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏ వి సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. సేవలకు కేరాఫ్ అడ్రస్ ఏవి అని మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు ఆళ్లగడ్డ పట్టణంలోని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి స్వగృహం నందు ఆయన జన్మదిన వేడుకలను ఏవి అభిమానులు స్నేహితులు భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఏవీ హెల్ప్లైన్ ద్వారా ఏవి సుబ్బారెడ్డి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను చేశారని.. ఆళ్లగడ్డ లో ప్రజలకు గేట్లు లేకుండా తన సొంత నిధులతో 25 లక్షలు కట్టి వ్యాపారులకు గేట్లు లేకుండా చేశారని ఆయన తర్వాత ఇంతవరకు ఏ రాజకీయ నాయకుడు కూడా అలాంటి సేవలు చేయలేదని అన్నారు. అలాగే కులమతాలకు అతీతంగా పేద నిరుపేదలకు వారి ఇంటిలో జరిగే వివాహాది కార్యక్రమాలకు మంగళసూత్రాలను వస్త్రాలను అందజేశారని అలాగే ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన ఎంతోమందికి ఏవీ హెల్ప్ లైన్ ద్వారా ఆదుకున్న మంచి మనసున్న మారాజు అనే ఏవి సుబ్బారెడ్డిని ఆయన కొనియాడారు..కార్యక్రమంలో ఏవి హెల్ప్ లైన్ సభ్యులు అశోక్, మస్తాన్, జమాల్, కృష్ణమోహన్ పెద్ద ఎత్తున ఏవి అభిమానులు పాల్గొన్నారు.

## పి. హెచ్.సి. వైద్యుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి




వేతనాలు పెంపు, ఉద్యోగ భద్రత, సాధారణ మరణానికి రూ. 10 లక్షలు ఎక్సిగ్రేషియ, పెండింగ్లో వున్న లెప్రసి, కరోనా, టిబి అలవెన్సులు ఇవ్వాలి

ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం

రాష్ట్రంలో ఎన్.డి.ఏ. కూటమి నేతలు ఎన్నికల ప్రచారంలో ఆశా కార్యకర్తలకు మెరుగైన వేతనాలు ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆశాలకు కనీసవేతనం రూ. 26,000/- ఇవ్వాలని, ఉ ద్యోగ భద్రత కల్పించాలని, మెడికల్ ఉద్యోగులుగా గుర్తించాలని, విధినిర్వహణలో ఉన్న ఆశా కార్యకర్త మరణిస్తే ఎక్సిగ్రేషియ రూ. 10,00,000/- ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యుల పిజి ఇన్ సర్వీసును కొనసాగించాలని ట్రైబల్ అలవెన్సు, 2020 బ్యాచ్ నేషనల్ ఇంక్రిమెంటును ఇవ్వాలని కాలపరిమితితో కూడిన పదోన్నతలు కల్పించాలని ఇతర డిమాండ్ల పరిష్కారం కోసం వైద్యులు చేస్తున్న సమ్మెను తక్షణం ప్రభుత్వం పరిష్కరించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు.

## జీఎస్టీ పై అవగాహన మరియు వ్యాసరచన పోటీల నిర్వహణ

ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం ప్రాజెక్ట్



సుండిపెంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. పద్మ గారి అధ్యక్షతన "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" (జిఎస్టి 2.0) పైన విద్యార్థినీ విద్యార్థులకు మరియు అధ్యాపకులకు అవగాహన సదస్సును కామర్స్ డిపార్ట్మెంట్ వారు నిర్వహించారు. కాగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. జీఎస్టీ సేవింగ్స్ పైన క్రొత్తగా వచ్చినటువంటి జిఎస్టి తగ్గింపుల వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కే. రాజన్న, శ్రీ ఎస్. మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎస్. శివ నాగిరెడ్డి, శ్రీమతి టి. ఇందిరా ప్రియదర్శిని, డాక్టర్ వై. కిరణ్ కుమార్, కుమారి షాహిదా, శ్రీమతి మీనాక్షి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పరదా చాటున భయంకర నిజాలు? మున్సిపాలిటీ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్వాకం.

ఉదయం న్యూస్ వనపర్తి



ఎంత చెప్పిన తనివి తీరదు. కాసులు ఇస్తే ఏదైనా మూసివేస్తారు.అఖిలపక్ష ఐక్యవేదిక ఆరోపణ. మున్సిపాలిటీ పరిధిలోని పాత బస్టాండ్ ఎదురుగా గతంలో మున్సిపల్ పర్మిషన్ లేకుండా ఒక బడా వ్యాపారి సెల్లులార్ కోసం తవ్వడంతో అప్పట్లో దీనిపై ఐక్యవేదిక స్పందించి ఫిర్యాదు చేయడంతో నిలిపివేశారు. దాంతో వదిలివేసిన పెద్ద గుంత పిచ్చి మొక్కలు మొలచి.. వర్షం నీళ్ళు నిలవడంతో చుట్టుపక్కల వ్యాపారులు, ప్రజలు రోగాల పాలు పడుతున్నారని, పక్కనే ఉన్న మరో రియల్ ఎస్టేట్ వ్యాపారీ ఆయనకు తోడవడం తో దానికి పరదా కట్టి ముసి వేశారని, దానిపై చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ ని కోరుతున్నామని. వనపర్తి లో డబ్బులు తీసుకుని టౌన్ ప్లానర్స్ పలు కట్టడాలకు పర్మిషన్ లేకున్నా చూసి చూడనట్టు ఉంటున్నారని ఇలాంటి వాటికి అఖిలపక్ష ఐక్యవేదిక మున్సిపాలిటీ పైన అవినీతి వారోత్సవాలు చేస్తుందని, మున్సిపాలిటీలో ఉన్న రెవెన్యూ, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, మేనేజ్మెంట్ లపై స్టింగ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని, ఒక్కొక్క శాఖ పైన వారానికి ఒక అవినీతి నిజాలు బయట పెడతామని ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డా" సతీష్ యాదవ్ తెలిపారు.

## పరదా చాటున భయంకర నిజాలు? మున్సిపాలిటీ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్వాకం.

ఉదయం న్యూస్ వనపర్తి

ఎంత చెప్పిన తనివి తీరదు. కాసులు ఇస్తే ఏదైనా మూసివేస్తారు.అఖిలపక్ష ఐక్యవేదిక ఆరోపణ. మున్సిపాలిటీ పరిధిలోని పాత బస్టాండ్ ఎదురుగా గతంలో మున్సిపల్ పర్మిషన్ లేకుండా ఒక బడా వ్యాపారి సెల్లులార్ కోసం తవ్వడంతో అప్పట్లో దీనిపై ఐక్యవేదిక స్పందించి ఫిర్యాదు చేయడంతో నిలిపివేశారు. దాంతో వదిలివేసిన పెద్ద గుంత పిచ్చి మొక్కలు మొలచి..
వర్షం నీళ్ళు నిలవడంతో చుట్టుపక్కల వ్యాపారులు, ప్రజలు రోగాల పాలు పడుతున్నారని, పక్కనే ఉన్న మరో రియల్ ఎస్టేట్ వ్యాపారీ ఆయనకు తోడవడం తో దానికి పరదా కట్టి ముసి వేశారని, దానిపై చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ ని కోరుతున్నామని. వనపర్తి లో డబ్బులు తీసుకుని టౌన్ ప్లానర్స్ పలు కట్టడాలకు పర్మిషన్ లేకున్నా చూసి చూడనట్టు ఉంటున్నారని ఇలాంటి వాటికి అఖిలపక్ష ఐక్యవేదిక మున్సిపాలిటీ పైన అవినీతి వారోత్సవాలు చేస్తుందని, మున్సిపాలిటీలో ఉన్న రెవెన్యూ, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, మేనేజ్మెంట్ లపై స్టింగ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని, ఒక్కొక్క శాఖ పైన వారానికి ఒక అవినీతి నిజాలు బయట పెడతామని ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డా" సతీష్ యాదవ్ తెలిపారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండలం వ్యాప్తంగా వాల్మీకి జయంతి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు.మంగళవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి నందు, పగిడిరాయి గ్రామం నందు,జొన్నగిరి గ్రామం నందు రామాయణం రచయిత వాల్మీకి విగ్రహానికి జయంతి సందర్భంగా వాల్మీకి సోదరులు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన తుగ్గలి లోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు డిప్యూటీ తహసిల్దార్ సుదర్శన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు, సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రాముడు, వీఆర్వోలు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వాల్మీకి జయంతి తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా జొన్నగిరి వాల్మీకి సోదరులు బండలాగుడు పోటీలను నిర్వహించారు.మండల వ్యాప్తంగా వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బేటీ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బెంగళూరు కి విచ్చేసిన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని, మర్యాదపూర్వకంగా కలిసిన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు

## ఆర్ట్స్ కళాశాలలో ఎటువంటి షరతులు లేకుండా, ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు కట్టించుకోవాలని, DSF ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ రూమ్ ముందు ధర్నా....

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**




మంగళవారం:- డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ బాలు మాట్లాడుతూ.....ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నటువంటి విద్యార్థులకు కళాశాల ఫీజు తో సంబంధం లేకుండా పరీక్ష ఫీజు కట్టించుకోవాలని, %ణూఖీ% విద్యార్థి సంఘంగా డిమాండ్ చేయడం జరిగింది.. అలాగే ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు వలసలకు వెళ్లి బతుకుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది. తమ పిల్లలను ఇక్కడ చదివిస్తున్నారు కావున, విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని పరీక్ష ఫీజు కట్టించుకోవాలని కోరుతున్నాము... స్థానికంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ గారు విద్యార్థులు ఎటువంటి షరతులు లేకుండా, పరీక్ష ఫీజు కట్టించుకోండి. అని, అడిగితే స్థానికంగా ఉన్నటువంటి ప్రిన్సిపల్ గారు పాడైపోండి అనే విధంగా విద్యార్థులను మాట్లాడడం చాలా దుర్మార్గమైన పరిస్థితి తక్షణమే ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ ను తొలగించాలని , ఆర్ట్స్ కళాశాల మేనేజ్మెంట్ దృష్టికి తీసుకు వెళ్తామని వారు మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఎఫ్ నాయకులు చిన్న రమేష్ సురేష్ అరుణ్ సుకుమార్ రాజు కిరణ్ రాజ్ కుమార్ తదితరులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు



**తుగ్గలి ఉదయం న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితను ఉమ్మడి జిల్లాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం రోజున కర్నూల్ పట్టణంలో జరుగుతున్న వాల్మీకి మహర్షి జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ఎస్. సవిత హాజరయ్యారు.ఈ సందర్భంగా బత్తిన వెంకటరాముడు పుష్పగుచ్ఛాన్ని అందజేసి మంత్రికు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు బత్తిన కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి ఆదివారం, శుక్రవారం, మంగ్లవారం రోజున శ్రీ అమ్మవారి గుడి చుట్టూ శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారిని ఊరేగింపుగా రథోత్సవంను దేవాదాయ శాఖ కమిషనర్ రామ చంద్రమోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి అన్నారు. మంగళవారం శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథంను భక్తులచే రథోత్సవంను నిర్వహించాము,ఈ అవకాశాన్ని భక్తులందరూ ఉపయోగించుకొనిశ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమం లో ప్రసాద్ పూజారి, మిథున్ సిబ్బంది చిన్న సుబ్బారాయుడు, గురు ప్రసాద్ ,భక్తులు తది తరులు పాల్గొన్ని రథోత్సవంను జయపదం చేశారు.

# మైదుకూరు రోడ్లన్నీ జలమయం కావటానికి ఇరిగేషన్, మున్సిపల్ అధికారులే కారణం CPM విమర్శ

## నీళ్లను తోడేందుకు వెనువెంటనే చర్యలు చేపట్టాలి

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**




మైదుకూరు మున్సిపాలిటీలో అధికారుల అతి జాగ్రత్త వల్లే గత రెండు రోజులుగా పొట్టి శ్రీరాములు సర్కిల్ మొత్తం నీళ్లతో నిండిపోయిందని సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్ ఆరోపించారు, మైదుకూరు మున్సిపాలిటీలో సోమవారం మధ్యాహ్నం నుండి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర నుండి కూరగాయల మార్కెట్ పొట్టి శ్రీరాములు, బద్వేల్ రోడ్డు భారత్ తియేటర్ పొట్టి శ్రీరాములు సర్కిల్ రంగసింహ హాస్పిటల్ వరకు మోకాలెత్తు వర్షపు నీరు,మురుగు నీటితో రోడ్లన్నీ నిండి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్న నేపథ్యంలోమంగళవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్రచెరువు, నీరునిల్వ వున్న ప్రాంతాలను సిపిఎం మండలకమిటీ ఆధ్వర్యంలో పర్యటించారు, అనంతరం పొట్టి శ్రీరాములు సర్కిల్ దగ్గర నీటిలో నిలబడి ఆందోళన నిర్వహించారు, ఈ సందర్భంగా మండల కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ నీటిపారుదల అధికారులు, మున్సిపల్ అధికారుల అతి జాగ్రత్త, నిర్లక్ష్యం కారణంగానే గత రెండు రోజులుగ మున్సిపాలిటీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆరోపించారు. అక్టోబర్ నెలలో వర్షాలు వస్తాయని తెలిసి కూడ ఎర్ర చెరువును పూర్తిగా నింపడం సరికాదని ఈ కారణంగానే ఆదివారం కురిసిన భారీ వర్షం కారణంగ ఎగువ ప్రాంతాల నుండి వచ్చిన నీరు ఎర్ర చెరువులో కలిసి టౌన్ లోని రోడ్లను ముంచేత్తాయని వర్షపు నీరు వెళ్లడానికి సరైన కాలువలు లేకపోవడం ఉన్న కాలువలు ఆక్రమణకు గురై కుంచించుకు పోయిన కారణంగానే పెద్ద మొత్తంలో నీరు రోడ్లమీది కొచ్చాయని, రోడ్ల మీదికి వచ్చిన నీటిని వెను వెంటనే కాలువల ద్వారా పంపాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని.

అంతిమంగా రైతులు వాహనదారులు సాధారణ ప్రజలు చిరు వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారుఆవేదనవెళ్ళబుచ్చారు, రోజు రోజుకు అభివృద్ధి చెందాల్సిన మైదుకూరు ఇలా వర్షం వచ్చిన ప్రతిసారి చెరువులను తలపిస్తుందని సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని సకాలంలో ఆక్రమణదారుల మీద చర్యలు చేపట్టాలని మురుగు కాలువలను పూడికలు తీయాలని రెండు రోజులుగా పట్టణంలో ప్రవహిస్తున్న మురుగునీరు కారణంగా అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు అంటూ వ్యాధులు వ్యాప్తి చెంద కుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గురయ్యా నాయకులు జహంగీర్ భాష,హుస్సేన్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లుపై ముఖ్య నేతలతో సీఎం రేవంత్ కీలక మీటింగ్.!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. బీసీలకు రిజర్వేషన్ కల్పించే అంశంపై అడుగడుగునా జాగ్రత్తలు చేపడుతున్న తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టు, హైకోర్టులోను కేసు గెలిచేందుకు తన సర్వశక్తులు ఒడ్డుతోంది.

బీసీ రిజర్వేషన్ల అంశాన్ని సీరియస్ గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం గంటగంటకు పరిస్థితిని అంచనా వేస్తూ ముందుకు వెళుతుంది.

**సీఎం కీలక మీటింగ్:**

నేడు హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసు విచారణ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహం, చేపట్టాల్సిన చర్యలు తదితర అనుబంధ అంశాలను చర్చించేందుకు ఏకైక ఎజెండాతో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 6న సుప్రీంకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టులో ప్రముఖ న్యాయవాది అభిషేక్ సింఘ్వి, సిద్ధార్థ దవే లు వాదనలు వినిపించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ హైకోర్టులో కూడా బీసీ రిజర్వేషన్ల కేసులో నేడు వాదనలు వినిపించాల్సిందిగా అభిషేక్ సింగ్విని సీఎం రేవంత్ కోరారు.సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు హైకోర్టులో అక్టోబర్ 8న కేసు విచారణ నేపథ్యంలో స్వయంగా హాజరై వాదనలు వినిపించాలని అభిషేక్ సింగ్విని సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రుల బృందం ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేశారు.

# వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొనినంద్యాలలో భారీ బైక్ ర్యాలీ,

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



ఆదికవి,రామాయణ మహాకావ్య రూప కర్త,రాముడిని ప్రపంచమానవాలికి పరిచయం చేసిన హిందువుల మరియు వాల్మీకుల ఆరాధ్య దైవం మహర్షి వాల్మీకి జయంతిని జరుపుకుంటున్న అందరికి మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి శుభాకాంక్షలు,వారు చూపినకుటు ంబసంబంధాలు,మానవుల జీవన విధానం,ప్రజాజీవితంలో అనుచరిం చాల్సిన విధానాలను స్మరించుకుంటు వారిబాటలో నడుస్తామని నేతలు వారిని కొనియాడారు,జయంతిని పురస్కరించుకొని నంద్యాల పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు,ర్యాలీ బొగ్గులైన్ మహర్షివాల్మీకి విగ్రహం నుండి బయలు దేరి నూనెపల్లి పై ఓవర్ మీదుగా తాలూకా పోలీస్ స్టేషన్, టెక్కె,శ్రీనివాససెంటర్,సంజీవనగర్,బస్టా ండ్ కూడలి లో నున్న మహర్షి వాల్మీకి విగ్రహంనకు పూజలు నిర్వహించి అక్కడినుండి మున్సిపల్ ఆఫీస్ మీదుగా దేవనగర్ మహర్షి వాల్మీకి గుడిదగ్గరికి చేరుకోవడం జరిగింది దాదాపు 100 ద్విచక్రవాహనాలతో 200మంది వాల్మీకులు పాల్గొన్నారు పొన్నాపురం,బొగ్గులైన్, ఎంజీవోస్ కాలనీ,దేవనగర్,కానాల,చింతకుంట్ల,గోని ్వాడు,చాబోలు, బిళ్లరాపురం,కోడూరు,కాంద్రపల్లి,దీబగుం ట్ల,గోపవరం,గాజులపల్లి,రాయమార్పూర ం,అల్లినగరం,అయ్యన్నరుగు తదితర గ్రామాలనుండి పాల్గొన్నారు.

ఈ సందర్బంగా బస్టాండ్ వాల్మీకి మహర్షి విగ్రహం దగ్గర మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లాలుస్వామి,ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, కార్యదర్శి జయరాం లు మాట్లాడుతూ మహర్షి వారసులకు ఆరు దశబ్దాలుగా పాలకులు చేస్తున్న నమ్మక ద్రోహానికి నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను బహిష్కరిస్తున్నామని ం మా మహర్షి జయంతిని మేమే నిర్వహించుకుంతున్నామని : మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర నాయకులు అన్నారు వాల్మీకుల పట్ల, వాల్మీకుల జాతి పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి,అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, పార్లమెంట్ లో ఎంపీలు మాట్లాడినా మరియు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవడానికీ తీవ్ర నిరసనగా, మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోయే మహర్షి వాల్మీకి జయంతి రాష్ట్ర స్థాయి వేడుకలను బహిష్కరించటం జరిగిందని నేతలు తెలిపారు

సంఘం నిర్ణయ ప్రకారం, ఈసారి మహర్షి వాల్మీకి జయంతిని వాల్మీకులే తమ పల్లెల్లో, తమ వీధుల్లో, తమ స్వంత ఖర్చులతో ,గౌరవంతో, ఆత్మాభిమానంతో జరుపుకుంటున్నారని ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న,ప్రధాన కార్యదర్శి లాలుస్వామి, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి జయరాం లు మాట్లాడుతూ ం వాల్మీకులు రాష్ట్రవ్యాప్తంగా ఈ బహిష్కరణ కార్యక్రమాన్ని కింది అంశాలపై నిరసనగా చేపట్టిన్నట్లు తెలిపారు:కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకి బోయల గిరిజన రిజర్వేషన్ల అంశంలో చేసిన మోసానికి నిరసనగా,లి 2.ఇటు రాష్ట్ర అసెంబ్లీలో ఎమ్మెల్యేలు ఎస్టిపునరుద్దరణపై,అటు పార్లమెంట్ లో ఎంపీలు మాట్లాడినా గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక్కమాట మాట్లాడకపోవటంలివాల్మీకి కార్పొరేషన్‌కు ఈ వరకు ఏ విధమైన నిధులు మంజూరు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ.లి“2024 ఎన్నికల ముందు ఎమ్మిగనూరు, ఆలూరు సభల్లో శ్రీ చంద్రబాబు నాయుడు గారు ‘అధికారంలోకి వచ్చిన వెంటనే సత్యపాల్ కమిషన్‌ను అమలు చేసి, వాల్మీకి బోయలను %ూు% తెగల జాబితాలో చేర్చుతాం’ అని హామీ ఇచ్చారు. కానీ ఆ హామీతో మా ఓట్లు సాధించి గద్దెపై కూర్చున్న తర్వాత, మా సమస్యలను పూర్తిగా గాలికొదిలేశారు,” అని తెలిపారు.

అలాగే, “కనీసం ఒక్క రూపాయి కూడా నిధులు లేని, ఒక్క కుటుంబాన్నీ ఆదుకోలేని, పనికిరాని కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి దాన్ని వాల్మీకుల అభ్యున్నతికి పెద్ద విజయంగా చూపించడం దారుణమైన మోసం” అని తీవ్రంగా విమర్శించారు.

ఈ నిరసనలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకులు సమగ్రంగా బహిష్కరించామని తమ తమ పల్లెల్లో, వీధుల్లో ఆత్మగౌరవంతో, ఏకత్వంతో, భక్తితో మహర్షి వాల్మీకి జయంతిని జరుపుకుంటున్నారని మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి నాయకులు తెలియజేసారు.ఈ సమావేశంలో ఎంవిఆర్పిఎస్ నాయకులు కుమార్,శ్రీను,మధు,పుల్లయ్య,హరి,ఓబు లేసు,వెంకటేశ్వర్లు,వినోద్,గిరి,సుంకులయ ్య,రాజు,బైరేశ్,కళ్యాణ్,హరనాథ్,నీలు, శ్రీనివాసులు,మల్లేష్,శేఖర్,రామాంజనేయ ులు, రంగస్వామి,విష్ణు,హరి,సుబ్బయ్య తో పాటు దాదాపు 200 మంది వాల్మీకులు పాల్గొన్నారు

## కలెక్టర్ ఆదేశాలను బేఖాతర్ చేసిన తుగ్గలి ఎంపీడీవో పై చర్యలు తీసుకోవాలి... బివిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అంజి

**తుగ్గలి:ఉదయంన్యూస్:** వాల్మీకి జయంతి ఉత్సవాలను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ ఆదేశాలను బేఖాతర్ చేసిన తుగ్గలి ఎంపీడీవో పై చర్యలు తీసుకోవాలని వీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అంజి డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మంగళవారం రోజున ఘనంగా నిర్వహించాయి.వాల్మీకి జయంతి ను అన్ని ప్రభుత్వ కార్యాలయాల యందు నిర్వహించాలని అన్ని జిల్లాల కలెక్టర్ లు ఆదేశాలు జారీ చేశారు.కానీ కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలో ఎంపీడీవో ఆఫీస్ నందు ఎంపీడీవో బిజీగా ఉన్నాననీ,నేను వాల్మీకి జయంతి చేయలేను కలెక్టర్ ఆదేశాల్ని నాకు అవసరం లేదని కలెక్టర్ ఆదేశాలను బేఖాతర్ చేసిన తుగ్గలి ఎంపీడీవో ను తక్షణమే సస్పెండ్ చేయాలని బివిఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.తుగ్గలి ఎంపీడీవోను తక్షణమే సస్పెండ్ చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని వారన్నారు.ఈ సమావేశంలో బివిఎస్ కర్నూలు జిల్లా కన్వీనర్ రాముడు,పత్తికొండ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు మహేందర్ నాయుడు,చెన్నకేశవ నాయుడు,తుగ్గలి మండల అధ్యక్షుడు వివి నాయుడు, పత్తికొండ మండల అధ్యక్షుడు వీరన్న, మద్దికేర మండల అధ్యక్షుడు మురళి, క్రిష్ణగిరి మండల కార్యదర్శి ఎంఎస్ నాయుడు,బివిఎస్ నాయకులు చక్రాల శీను,డివి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేసిన ఎంఎండి ఫిరోజ్"

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



నంద్యాల పట్టణం 14వ వార్డు లో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఫిరోజ్ లబ్ధిదారులకు తన చేతులా మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు.లిఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ “క్యూఆర్ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులు పౌర సరఫరా వ్యవస్థలో పూర్తిస్థాయి పాదదర్శకత ను తీసుకువస్తాయన్నారు. ఈ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిత్యావసర సరుకులు సరళంగా, నేరుగా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా లభిస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులను సమర్థవంతంగా, సమయానికి చేపడుతోందన్నారు.స్మార్ట్ రేషన్ కార్డులు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఆహార భద్రతను బలోపేతం చేస్తాయని భవిష్యత్తులో ప్రతి లబ్ధిదారుడు సులభంగా తన కార్డు ద్వారా సరుకులు పొందేలా కూటమి ప్రభుత్వం సాంకేతికతను మరింత విస్తరిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)

మంగళవారం:-పెద్దకడబూరు మండలంలోని మేకడో న గ్రామంలో రామాయణం రచయిత శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మంగళవారం రోజు గ్రామంలో పెద్దలు, యువకులు అందరూ కలిసి జరుపుకున్నారు.వారు మాట్లాడుతూ వాల్మీకు ల ను ఎస్టీ జాబితాలో చేర్చాలని అప్పుడే వాల్మీకు లు నిజమైన న్యాయం జరుగుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వారు డిమాండ్ చేశారు.

# రాజ్యాంగాన్ని అగౌరవపరిచిన న్యాయవాది రాకేష్ కిషోర్. దేశద్రోహం కేసు నమోదు చేయాలి. సిపిఐ

నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్

భారత రాజ్యాంగాన్ని కించపరుస్తూ న్యాయ వ్యవస్థను బెదిరింపు ధోరణికి పాల్పడుతూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయిపై సనాతం పేరుతో బూటు విసిరిన మతోన్మాది న్యాయవాది రాకేష్ కిషోర్ పై దేశద్రోహం కేసు నమోదు చేసి దేశ బహిష్కరణ చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో సంజీవనగర్ గేటు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమిని శ్రీనివాసులు అధ్యక్షత వహించగా. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు పి మురళీధర్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి నాగరాముడు. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి. డి.శ్రీనివాసులు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు జి హరినాథ్. సిపిఐ నాయకులు. ధనుంజయుడు జిలాని భాష ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నంద్యాల ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య. పట్టణ కార్యదర్శి ఎస్.సుశీలమ్మ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు పి. మురళీధర్. మాట్లాడుతూ.




దేశంలో ఎన్నడూ జరగని అనూన్య సంఘటనసుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయి సనాతనం పేరుతో న్యాయవాదికి రాకేష్ కిషోర్ బూటు విసరడము రాజ్యాంగ సంస్థలను అవమానపరచడం న్యాయవ్యవస్థను బెదిరించడం లక్ష్యంగా ప్రణాళికతో కూడిన దాడి ప్రయత్నమనమని అన్నారు. దేశంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రధాని మోడీ పాలనలో మతోన్మాదులు అన్ని వ్యవస్థలను ధ్వంసం చేస్తూ రాజ్యాంగానికి కించపరిచే విధంగా ప్రయత్నిస్తున్న సనాతనం పేరుతోదాడికి పాల్పడ్డ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడులు చేసే స్థాయికి పిచ్చి ముదిరిందని దాడికి పాల్పడ్డ మతోన్మాది రాకేష్ కిషోర్ ను దేశద్రోహం కేసు నమోదు చేసి దేశ బహిష్కరణ చేయాలని హేతువాదులు ప్రజాతంతావాదులంతా సనాతన వాదుల దురాగతాలను తీవ్రంగా ఖండించాలని పై నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగార్జున. మున్నా నవిసా రవి సుభాను లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నది(ఏరు)ను తలపిస్తున్న మైదుకూరు మార్కెట్ రహదారులు.. అస్సలు పట్టించుకోని మున్సిపల్ అధికారులు ..

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



చిన్నపాటి వర్షానికి అతలాకుతలమవుతున్న మైదుకూరు మార్కెట్ కూడలి..నీటిలో మునిగి ఆగిపోతున్న స్కూటర్లు.. అవస్థలు పడుతున్న వాహనదారులు.. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు నెమ్మకు నీరు ఎత్తినట్లు చూస్తున్నారే తప్ప చేస్తున్నది ఏమీ లేదని తెలుస్తోంది.
రెండు రోజులు అవుతున్న తగ్గని నీరు.. ఆడవారు ఆ దారిలో నడవాలంటే వారి పరిస్థితి అగమ్యాగోచరం. .చిన్నపాటి వర్షానికి ఇలా ఉంటే.. పెద్ద వర్షం వస్తే మైదుకూరు మునిగే పరిస్థితి ఉందా..మునకకు అసలు కారణం కాలువ కు అడ్డంగా కట్టిన కట్టడాలు.. కాల్వ పై వెలసిన దుకాణాలు అంటూ స్థానికుల ఆవేదన ..మైదుకూరును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్న ఎమ్మెల్యే గారి ఆశయంతో విద్యుత్ దీపాలు విగ్రహాలు పెట్టరు ఈ సమస్య ను పరిస్కారం చేయాలంటూ డిమాండ్. .ఎర్ర చెరువులో నీటిని ఆపినా కూడా ఇంత నీరు ఎలా వస్తుందంటూ ప్రజల్లో చర్చ..ఈ మధ్యకాలంలోనే ఎర్ర చెరువు నుండి తెగిపోయిన గండి కి వచ్చే కాల్వకు పూడికతీత పనులు కూడా చెప్పటం జరిగింది..స్థానిక ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ జోక్యం చేసుకొని మున్సిపాలిటీ అధికారుల ద్వారా సత్వరం పరిష్కార మార్గం కనుగొని నీరు సవ్యంగా పారేలా చర్యలు చేపట్టాలని కోరుతున్న మైదుకూరు ప్రజలు, వాహనదారులు.

# దళిత నేతలు బుడ్డోళ్ళ వెంకటేశు... తప్పెట రామయ్య లను పరామర్శించిన రెడ్యం

త్వరితగతిన కోలుకోవాలని రెడ్యం ఆకాంక్ష.

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతిని ధి



ఖాజీపేట మండలం, మిడుతూరు మాదిగ వాడకు చెందిన బుడ్డోళ్ల వెంకటేశు గుండె జబ్బుతో కడప నగరంలోని సన్రైజ్ ఆసుపత్రిలో స్టంట్ వేయించుకొని స్వగ్రామానికి రావడం జరిగింది. మిడుతూరు మాదిగ వాడకు చెందిన వైఎస్ఆర్సిపి నేత తప్పెట చంద్ర తండ్రి తప్పెట రామయ్య కాలు విరిగి కడప నగరంలోని హిమాలయ ఆసుపత్రిలో చికిత్స పొంది స్వగ్రామానికి రావడం జరిగింది.వారి ఇరువురిని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యంవెంకటసుబ్బారెడ్డి మంగళవారం మధ్యాహ్నం పరామర్శించి జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. వారు తక్షణం కోలుకోవాలని రెడ్యం ఆకాంక్షించారు. మిడుతూరు మాదివాడకు వచ్చిన సందర్భంగా గ్రామస్తులు అందరినీ రెడ్యంపేరుపేరునా పలకరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి దళిత నేతలు తప్పెట చంద్ర, గుడిసె లక్ష్మయ్య, దేవుగుడి హరి, వై గంగులయ్య, సంబటూరు ప్రభాకర్, తప్పెట రాంబాబు, దొడ్డవాండ్ల అంకన్న, గుండు గాండ్ల బాలస్వామి, కొండిపోగు క్రాంతి, గుండుగాళ్ల జయ చంద్ర , మాచిరెడ్డిపల్లి వెంకటరమణ, సంబటూరు నరసింహ, దేవగుడి బాలస్వామి, బుడ్డోళ్ల బైరేసు, లచ్చిగాండ్ల ప్రసాద్,తప్పెట సుబ్బారావు, కె మహేష్, చెప్పలి నంద,దేవగుడి బయన్న, దొడ్డవాండ్ల సుబ్బయ్య తో పాటు సన్నపల్లె వైసిపి నేత సోమల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆదోని ప్రవేట్ (బస్సు) ట్రావెల్స్ యజమాన్యం పై చర్యలు తీసుకోవాలి........సిపిఎం

కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)



ఆదోని పట్టణంలో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆదోని ప్రవేట్ (బస్సు) ట్రావెల్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ రాఘవేంద్ర గారికి సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, నాయకులు గోపాల్, తిప్పన్న, వీరేష్, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం మీరు మాట్లాడుతూ ఆదోని పట్టణం ఓ ప్రైవేట్ ట్రావెల్స్ (శ్రీనివాస ట్రావెల్స్) నిర్లక్ష్యంతో బస్సు బోల్తాపడి ప్రయాణికులకు చిన్నచిన్న గాయాలు అయ్యాయని తెలిపారు. బస్సు యజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా నిత్యం ప్యాసింజర్లు ప్రయాణికులు మాత్రమే ప్రయాణించాల్సిన బస్సులో ఓవర్ లోడుతో సరుకులు సరఫరా చేస్తున్న ఆర్టీవో అధికారులు, సేల్ ట్యాక్స్ అధికారుల అలసత్వం నిర్లక్ష్యంతో సరుకులు ఎగుమతి, దిగుమతి చేస్తున్న పట్టి పట్టినట్లుగా ఉంటున్నారని వారు తెలిపారు. శ్రీనివాస ట్రావెల్స్ యాజమాన్యం అయితే పట్టణం నడిబొడ్డున సరుకుల బుకింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన అధికారులు అవైపు కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదని వారు తెలిపారు. గతంలో బస్సు వెనుక భాగంలో టూ వీలర్ (స్కూటర్) లాంటివి లోడింగ్ చేసిన వాటిని ఆధారాలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అధికారులకు చూపించిన అధికారులు నామమాత్రపు రుసుములతో వేసి చేతులు దులుపుకున్నారని వారు తెలిపారు. ఈరోజు జరిగిన ప్రమాదం అదే బస్సులో ప్రమాదకరపు పేలుడు పదార్థాలు లాంటివి ఉండి ఉంటే ప్రజలకు ఊహకు అందని ప్రమాదం జరిగి ఉండేదని వారు తెలిపారు. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు యజమాన్యం పై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## మంత్రి ఎన్ ఎండి ఫరూక్ నుమర్యాదపూర్వకంగా కలిసిన శ్రీశైలం దేవస్థాన బోర్డు సభ్యురాలు డా. సింధు శ్రీ

నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్



నంద్యాల పట్టణంలోని ప్రముఖ జగన్ హాస్పిటల్స్ అధినేత డా. జగన్ మోహన్ రెడ్డి సతీమణి డా. సింధు శ్రీ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.లిఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యురాలిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల నియోజకవర్గం నుండి అవకాశం కల్పించినందుకు కూటమి ప్రభుత్వం మరియు రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి డా. సింధు శ్రీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.లిఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండిఫరూక్ మాట్లాడుతూ పవిత్ర శ్రీశైలం దేవస్థానం ఆధ్యాత్మికంగా,సాంస్కృతికంగా అపారమైన ప్రాధాన్యత కలిగిన పవిత్ర స్థలమని అటువంటి గొప్ప ప్రాశస్త్యం కల్గిన దేవస్థాన సమగ్ర అభివృద్ధి, యాత్రికుల సౌకర్యాలు, మరియు భక్తులకు అందించే సేవల మెరుగుదల దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.శ్రీశైలం దేవస్థాన బోర్డులో సభ్యురాలిగా చోటు సంపాదించుకున్న డా సింధు శ్రీ సేవలు ప్రజా హితానికి, మహిళా సాధికారతకు తోడ్పడటమే కాకుండా, శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి దోహదం చేయ్యాలని మనస్ఫూర్తిగా కొట్టుకుంటున్నానని మంత్రి ఫరూక్ గ తెలిపారు.

## వరుసగా రెండోరోజూ ట్రాఫిక్ జామ్




హైదరాబాద్-విజయవాడ రహదారిపై ఇక్కట్లు

ఎల్‌బి నగర్ మెట్రో వద్ద కిలోమీటర్ వరకు ప్రయాణికుల క్యూ

హైదరాబాద్: దసరా సెలవులకు వెళ్లిన వారు తిరిగి రావడంతో వరుసగా రెండోరోజూ
విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. నల్గొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పెద్దకాపర్తి, చిట్యాల వద్ద వంతెన నిర్మాణ పనుల వల్ల ఈ సమస్య ఏర్పడింది. దసరా సెలవుల తర్వాత ప్రయాణికులు నగర బాట పట్టడంతో వాహనాల రద్దీ నెలకొంది. మరోవైపు పంతంగి టోల్ ప్లాజాతో పాటు చౌటుప్పల్, దండు మల్కాపురం వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేసారు. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ చింతలకుంట నుంచి కొత్తపేట వరకు భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. చింతలకుంట
పైవంతెనపై ట్రావెల్స్ బస్సులు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌జామ్ కారణంగా కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు.దసరా పండుగ సెలవులు ముగియడంతో ప్రజలు హైదరాబాద్ తిరిగి చేరుకుంటున్నారు. దీంతో ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఎంతకూ వాహనాలు కదలక పోవడంతో జనం మెట్రో రైలును ఆశ్రయించారు. దీంతో ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద ప్రయాణికులు కిక్కిరిసిపోయారు. ఈ నేపథ్యంలో మెట్రో సిబ్బంది ప్రయాణికులను క్యూ పద్ధతిలో పంపిస్తున్నారు.

జిల్లాల నుంచి వచ్చిన వారితోపాటు ఆఫీసులు, వివిధ పనుల నిమిత్తం వెళ్లేవారు పెద్ద సంఖ్యలో ఉండటంతో కీలోమీటర్ మేర క్యూలైన్‌లో నిల్చున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. క్యూలైన్ నుంచి ప్లాట్‌ఫారం వద్దకు చేరేందుకు సుమారు రెండు గంటల సమయం పడుతున్నది. మరోవైపు చౌటుప్పల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నల్లగొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు వాహనాలు నిలిచిపోయాయి. దసరా సెలవుల తర్వాత ప్రయాణికులు నగరబాట పట్టడంతో వాహనాల రద్దీ నెలకొంది. మరోవైపు పంతంగి టోల్ ఎ÷-లాజాతో పాటు చౌటుప్పల్, దండు మల్కాపురం వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేస్తున్నారు.



# కడప జిల్లాలో మరోమారు భారీ వర్షం

### మైదుకూరు ప్రాంతంలో నీట మునిగిన పంటలు

### పంట నీట మునగడంతో ఉల్లి రైతుల ఆందోళన

కడప: మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం తెల్లవారుజాము నుండి పడినటువంటి అధిక వర్షానికి వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంటలు నీట మునగడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఉల్లి పంట సాగు చేసిన రైతులు ధరలు లేక ఒకవైపు
అల్లాడుతున్నారు. ప్రస్తుతం తిరిగి వర్షానికి నీట మునగడంతో ఉల్లి గడ్డలు మాత్రం పనికిరావని దిగాలు చెందుతున్నారు. గత వారం రోజుల నుండి మినుము, వేరు శనగ, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటలు సాగు చేసిన రైతుల పంటల పొలాల్లో నీరు అధికంగా వచ్చి చేరిందని విత్తనాలు దెబ్బతింటాయని ఆందోళన చెందుతున్నారు. సోమవారం తెల్లవారుజాము నుండి పడిన వర్షం వలన మైదుకూరు మండల పరిధిలోని తిప్పిరెడ్డిపల్లె, గంజికుంట, ఉత్సలవరం, వనిపెంట, చాపాడు మండల పరిధిలోని ద్వారకానగరం ,జడ్జీగారి కొట్టాలు గ్రామాల పరిధిలో గత వారం రోజులుగా సాగుచేసిన పంటలు నేలపాలయ్యాయి. సాగు ఖర్చులు పెరిగి వ్యవసాయం భారం అవుతుందని దానికి తోడు ప్రకృతి వైపరీత్యాల వలన విత్తనాలు, ఎరువులు దెబ్బతింటుండడంతో అధిక భారం అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది ఉల్లి సాగు చేసిన రైతులు ధరలు లేక అల్లాడుతున్నారు. ప్రస్తుతం క్వింటా రూ.500 కు నామమాత్రంగా కొనుగోలు చేపడుతున్నారు. ప్రస్తుతం వర్షం పడడంతో ఉల్లిగడ్డలను సేకరించేవారు కనిపించే పరిస్థితి లేదని రైతులు పేర్కొంటున్నారు.

# కురుపాం ఘటన ప్రభుత్వం నిర్లక్ష్యమే

విజయవాడ: కురుపాం గిరిజన గురుకులంలో కలుషిత నీరు తాగి ఇద్దరు విద్యార్థినులు మరణించిన ఘటనపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. పాలనా వైఫల్యంతో ముక్కు పచ్చలారని బిడ్డలను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 128 మంది గిరిజన బిడ్డలు ఆస్పత్రుల పాలయ్యారంటే ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శించారు. చనిపోయిన బిడ్డల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గిరిజన బిడ్డల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కాంగ్రెస్ ఆంధప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ?గిరిజన బిడ్డలు ఏం తింటున్నారో చూసే పర్యవేక్షణ ఈ ప్రభుత్వానికి అసలే లేదని విమర్శించారు. సంక్షేమ బడుల్లో తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు కూడా లభించడం లేదని చెప్పు కొచ్చారు. గిరిజన బిడ్డల కడుపునకు బుక్కెడు అన్నం పెట్టడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి గిరిజన బిడ్డల సంక్షేమం పట్టదా అని ప్రశ్నించారు వైఎస్ షర్మిల.అత్యవసర వార్డుల్లో చికిత్స పొందుతున్న బిడ్డలకు మెరుగైన వైద్యం అందేలా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ ఘటన మరోచోట పునరావృతం కాకుండా ఉన్నత స్థాయి కమిటీ వేసి విచారణ జరుపాలని కోరారు. ప్రభుత్వ








# మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు..

ఈ సంవత్సరం డిసెంబర్ 8న కేరళలో కొత్త కరోనా వేరియెంట్ 1 ని కనుగొన్నారు. కేరళలో ఇప్పటికే ఒకరు ప్రాణాలు విడిచారు. ఈ వేరియెంట్ త్వరగా వ్యాప్తి చెందుతుంది. ఇంతకు ముందు ఈ వ్యాధి అమెరికా, చైనాలో కనుక్కున్నారు. మూడో కేసు ఇండియాలో వచ్చింది. ముందు వచ్చిన ఒమిక్రాన్ స్ట్రెయిన్ కంటే కొత్త స్ట్రెయిన్ చాలా భిన్నంగా లేదని ఆరోగ్య శాఖ చెబుతోంది. అయితే, వీటి నివారణకు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఎవరికైనా జ్వరం, జలుబు, గొంతునొప్పి ఉంటే వెంటనే డాక్టర్స్‌ని సంప్రదించాలి.

ప్రస్తుతం కేరళ నుండి వచ్చిన కోవిడ్ %జీచీ%.1 సెప్టెంబర్‌లో అమెరికాలో మొదటిసారి కనుగొనబడింది. డిసెంబర్ 15 వరకూ చైనాలో ఏడు కేసులు నమోదయ్యాయి. యూఎస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ కూడా దీనిపై ఆందోళన వ్యక్తం చేసింది.

ఇండియాలో.. కేరళలో కనుక్కున్న కొత్త వేరియెంట్ 79 ఏళ్ళ మహిళని బలి తీసుకుంది. గురుగ్రామ్‌లోని బిర్లా హాస్పిటల్ డాక్టర్ గతంలో వ్యాక్సిన్స్ ఈ సమస్య నుంచి కాస్తా ఉపశమనాన్ని ఇస్తాయని చెబుతున్నారు.

లక్షణాలు.. అమెరికాలో కనుక్కున్న ఈ వ్యాధి 15 నుండి 29 శాతం కేసులకి కారణమైంది ఇది వేగంగా వ్యాపిస్తోంది. ప్రస్తుతం అక్కడ ఆస్పత్రుల్లో చేరేవారి సంఖ్య తక్కువగానే ఉంది. అయితే, నమోదైన కేసుల్లో చాలా మందికి జ్వరం, దగ్గు, గొంతునొప్పి, తలనొప్పి, జీర్ణ సమస్యలు ఉన్నాయి.

వ్యాధి లక్షణాలు.. ఇప్పుడు ఇది మన ఇండియాలోని కేరళలోనూ పాకింది. కొంతమంది ప్రజలకి చాలా లక్షణాలు ఉంటున్నాయి. సాధారణంగా నాలుగైదు రోజుల్లో లక్షణాలు తగ్గుతాయి.

ఇతర జాతులతో పోలిస్తే ఇది అంత తీవ్రమైంది కాదు.. మనం ముందు నుంచే సబ్బులతో చేతులు కడగడం, మాస్కులు వాడడం, సామాజిక దూరం పాటించడం వంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. కొంతమంది ఆరోగ్య నిపుణులు చెప్పినట్లుగా కోవిడ్ వ్యాక్సిన్‌తో పాటు బూస్టర్ డోస్ కూడా తీసుకోవాలి.

ముందు జాగ్రత్తలు.. చేతులతో కళ్ళు, ముక్కు, నోటిని ఎప్పుడు తాకడం మానండి. బయటికి వెళ్ళినప్పుడు వచ్చినప్పుడు మాస్క్ వాడండి. రద్దీగా ఉండే ప్రదేశాలకు వెళ్ళినప్పుడు మాస్క్ వాడాలి. కరోనా ప్రధాన వ్యాధి లక్షణం జ్వరం, దగ్గు. కాబట్టి, మీ చుట్టుపక్కల ఎవరైనా దగ్గడం, తుమ్ముతుంటే వారికి వీలైనంత వరకూ దూరంగా ఉండాలి. జలుబు, దగ్గుతో బాధపడే వారిని కలిసినప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# క్యాన్సర్ రాకుండా చేసే ఆహారాలు











క్యాన్సర్.. ఈ పేరు వింటేనే గుండెల్లో ఏదో తెలియని భయంగా ఉంటుంది. ఇది ఎంత ప్రమాదకరమైన వ్యాధో అందరికీ తెలిసిందే. క్యాన్సర్ కారణంగా ప్రతి ఏటా మిలియన్ల మంది మరణిస్తున్నారు. ప్రపంచంలో చోటు చేసుకుంటున్న మరణాల్లో క్యాన్సర్ రెండవ ప్రధాన కారణం. ఈ రోజుల్లో ఎవరకైనా, ఏ వయసు వారికైనా క్యాన్సర్ వచ్చే ముప్పు ఉంది. కొన్ని రకాల క్యాన్సర్లను మనం నిరోధించలేం. అయితే, జీవనశైలి కారణంగా వచ్చే క్యాన్సర్ల ముప్పును కొంతవరకు తగ్గించవచ్చని నిపుణులు అంటున్నారు. మన డైట్‌లో వివిధ రకాల పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులతో కూడిన సమతుల్య ఆహారం మన ఆరోగ్యాన్ని రక్షించడంతో పాటు.. కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పును తగ్గిస్తుందని నిపుణులు అంటున్నారు. క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవడానికి.. మన డైట్‌లో ఎలాంటి ఆహారం చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

ఆకుకూరలు.. పాలకూర, కాలే, స్విస్ చార్డ్ వంటి ఆకు కూరలలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి వివిధ రకాల క్యాన్సర్ల ముప్పును తగ్గించడానికి సహాయపడతాయి. ఈ పోషకాలు.. హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి తోడ్పడతాయి. రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తాయి. వాటి పోషకాలను నిలుపుకోవడానికి వాటిని పచ్చిగా సలాడ్‌ల రూపంలో, ఉడికించి తీసుకోండి. (%ఱఖ్తుస్త్రవ ంశీబతీఎవ - జూఱఇఖ్ఝుఎ)

బెర్రీస్.. బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీలు, రాస్బెర్రీస్, బ్లాక్బెర్రీస్ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. వీటిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. బెర్రీస్ సెల్ డ్యామేజ్‌ను నివారిస్తాయి, శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడతాయి, క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. రోజూ మీ ఆహారంలో బెర్రీస్ కచ్చితంగా తీసుకోవడానికి ట్రై చేయండి.

టొమాటో.. టొమాటోలు లైకోపీన్‌తో నిండి ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి తోడ్పడుతుంది, ఫ్రీ రాడికల్స్ నుంచి చర్మ కణాలను రక్షిస్తాయి. ఇవి ప్రోస్టేట్, , ఊపిరితిత్తులు, కడుపు క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పని చేస్తాయి. టొమాటోలను వండడం, ప్రాసెస్ చేయడం వల్ల లైకోపీన్ యొక్క జీవ లభ్యత పెరుగుతుంది, కాబట్టి టొమాటో సాస్, గ్రేవీ రూపంలో తీసుకోండి.

క్రూసిఫరస్ కూరగాయలు.. క్రూసిఫెరస్ కూరగాయలలో బ్రోకలీ, కాలీఫ్లవర్, బ్రస్సెల్స్, స్ప్రౌట్స్, క్యాబేజీ మీ డైట్‌లో చేర్చుకోండి. వీటిలో సల్ఫోరాఫేన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీరాన్ని డిటాక్స్ చేయడానికి సహాయపడతాయి. క్యాన్సర్ కణాలతో పోరాడటానికి, వాపును తగ్గించడానికి తోడ్పడతాయి. క్రూసిఫరస్ కూరగాయలలో పోషకాలను కాపాడుకోవడానికి.. వాటిని పచ్చిగా, ఉడికించి తీసుకోండి.

గ్రీన్ టీ.. గ్రీన్ టీలో పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. బ్రెస్ట్, ప్రోస్టేట్, కొలొరెక్టల్ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. క్యాన్సర్ ముప్పు నుంచి తప్పించుకోవడానికి గ్రీన్ టీ రోజూ తీసుకోండి.

తృణధాన్యాలు.. బ్రౌన్ రైస్, క్వినోవా, ఓట్స్, హోల్ వీట్ వంటి తృణధాన్యాలలో ఫైబర్, విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి, జీర్ణక్రియను ప్రోత్సహించడానికి, కొలొరెక్టల్, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. మీ డైట్‌లో శుద్ధి చేసిన ధాన్యాలకు బదులుగా తృణధాన్యాలను ఎంచుకోవడం మంచిది.

వెల్లుల్లి.. వెల్లుల్లిలో సల్ఫర్ సమ్మేళనాలు ఉన్నాయి, ఇవి కడుపు, కొలొరెక్టల్ ప్రోస్టేట్ క్యాన్సర్లతో సహా అనేక క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడానికి తోడ్పడతాయని అనేక అధ్యయనాలు స్పష్టం చేశాయి. ఈ సమ్మేళనాలకు క్యాన్సర్ కణాలను మందగించే, నాశనం చేసే సామర్థ్యం ఉంది.

పసుపు.. పసుపులో కర్కుమిన్ ఉంటుంది. దీనికి శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి.ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడానికి, రొమ్ము, పెద్దప్రేగు, ప్రోస్టేట్ క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడానికి తోడ్పడుతుంది. పసుపును కూరలు, స్మూతీస్, మసాలాగా ఉపయోగించండి.

సిట్రస్ పండ్లు.. నారింజ, ద్రాక్షపండ్లు, నిమ్మకాయలు, బత్తాయి, కమల వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కారక పదార్థాలు ఏర్పడకుండా నిరోధిస్తాయి, క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. సిట్రస్ పండ్లను మీ డైట్‌లో చేర్చుకుంటే.. క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చు.

# షుగర్ ఉన్నవారు తినొచ్చా..




షుగర్ ఉన్నవారు.. డైట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇందులో భాగంగా తియ్యని ఫుడ్స్ తినకూడదని అంటారు. మరి ఖర్జూరాలు తినొచ్చా లేదా అనేది తెలుసుకోండి.

ఖర్జూరంలో ఎన్నో హెల్దీ బెనిఫిట్స్ ఉంటాయి. వీటిలో పోషకాలు, విటమిన్ బి కాంప్లెక్స్, విటమిన్ ఎ, ఐరన్, కాల్షియం, కాపర్, సోడియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ముఖ్య పోషకాలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా సెలీనియం ఉంటుంది. ఇమ్యూనిటీని పెంచుతుంది.

మధుమేహం.. ప్రజెంట్ లైఫ్‌లో చాలా మంది ఫేస్ చేస్తున్న ప్రాబ్లమ్. ఇది ఈ రోజుల్లో పిల్లల్లోనూ కనిపిస్తుంది. వంశపారంపర్యంగా వచ్చే సమస్యల్లో ఇది కూడా ఒకటి. అదే విధంగా సరిలేని లైఫ్‌స్టైల్ కారణంగా కూడా ఈ సమస్య వస్తుంది. ఈ సమస్య వచ్చినప్పుడు దానిని కంట్రోల్ చేసుకోవాలి. లేకపోతే ఇతర అవయవాలపై ఎఫెక్ట్ చూపిస్తుంది. స్వీట్స్ తినడంవల్ల ఈ సమస్య ఎక్కువ అవుతుందనే వాదన ఉంది..

రోజుకి ఎన్ని తినొచ్చు.. నిజానికి ఖర్జూరాలు తియ్యగా ఉన్నప్పటికీ షుగర్ ఉన్నవారు తినొచ్చు. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ 43 నుంచి 55 శాతం వరకూ ఉంటుంది. కాబట్టి, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు త్వరగా పెరగవు. అందుకే, వీటిని తినొచ్చు. ఇందులోని ఫైబర్ కంటెంట్ షుగర్ వారికి హెల్ప్ చేస్తుంది. దాదాపు 100 గ్రాముల ఖర్జూరంలో 8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్.. డేట్స్ తియ్యగా ఉన్నప్పటికీ, వాటిలో గ్లైసెమిక్ తక్కువగా ఉంటుంది. ఇది షుగర్ సమస్యకి ఎలాంటి సమస్యని కలిగించదు. గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటే, రక్తంలో చక్కెరలో ఆకస్మిక స్పైక్స్‌ల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వేరే స్వీట్స్‌తో పోలిస్తే డేట్స్ గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. తినే ముందు.. ఖర్జూరాలతో అతిగా తీసుకోవద్దు. తక్కువగా తినండి. అయితే, వీటిని తినే ముందు డాక్టర్‌ని సంప్రదించాలి. వారిచ్చే సలహాల ప్రకారమే ఈ డేట్స్‌ని తినడం మంచిది.









# లివర్‌ను ఆరోగ్యంగా ఉంచే.. సూపర్ ఫుడ్స్..!

ప్రపంచ జనాభాలో సుమారు 38% మంది ఫ్యాటీ లివర్ కారణంగా ఇబ్బందిపడుతున్నారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. చాలామంది లివర్ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. లివర్ మన శరీరంలో ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలో 500పైగా పనులు నిర్వహిస్తుంది. కాలేయం మన శరీరం నుంచి విషాన్ని, హానికరమైన పదార్థాలను తొలగిస్తుంది. మన శరీరంలోని జీర్ణకోశ నాళం నుంచి వచ్చే రక్తాన్ని లివర్ ఫిల్టర్ చేస్తుంది. ఆహారం జీర్ణం చేయడానికి లివర్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఆహారం జీర్ణం అయిన తర్వాత హార్మోన్, ఎంజైమ్, ప్రోటీన్, కొలస్ట్రాల్‌ను తిరిగి శరీరానికి అందిస్తుంది. ఇలాంటి ముఖ్యమైన అవయవాన్ని రక్షించుకోవడం చాలా ముఖ్యం. మీ లివర్ ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి.. కొన్ని సూపర్ ఫుడ్స్ సహాయపడతాయి.

పసుపు..

పసుపులో కర్కుమిన్ అనే పదార్థం ఉంటుంది. కర్కుమిన్‌లో శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. పసుపు శరీరంలోని మంటను తగ్గిస్తుందని, లివర్‌కు హానిచేసే ముప్పులను నివారిస్తుందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పసుపు శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. మీ లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. మీ డైట్‌లో పసుపు కచ్చితంగా చేర్చుకోండి. గ్రీన్ టీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి, శరీరంలో ఆక్సిడెటవ్ స్ట్రెస్‌ను తగ్గిస్తాయి. గ్రీన్ టీలో కాటెచిన్ కంటెంట్.. లివర్ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలోని వాపును తగ్గించడం ద్వారా.. లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. రోజూ గ్రీన్ టీ తాగితే.. లివర్ సమస్యల ముప్పు తగ్గుతుంది.

సిట్రస్ పండ్లు.. ద్రాక్ష, నిమ్మ, కమల, బత్తాయి వంటి సిట్రస్ పండ్లలో నారింగిన్, నరింగెనిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో వాపును తగ్గించి.. అనారోగ్యాల ముప్పు తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు.

క్రూసిఫరస్ కూరగాయలు.. క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రకోలీ వంటి క్రూసిఫరస్ కూరగాయలలో.. గ్లూకోసినోలేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని డిటాక్స్ చేయడానికి సహాయపడే ఎంజైమ్‌లను ప్రేరేపిస్తాయి. ఈ కూరగాయలలోని సమ్మేళనాలు మీ శరీరంలోని టాక్సిన్స్, వ్యర్థ పదార్థాలను తొలగిస్తాయి. క్రూసిఫరస్ కూరగాయలు మీ డైట్‌లో చేర్చుకుంటే.. కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది.

ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్.. ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె ఆరోగ్యాన్ని రక్షించడానికే కాదు.. లివర్ పనితీరును మెరుగుపరచడానికీ సహాయపడతాయి. ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్‌లో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. మీ డైట్‌లో సాల్మన్, మాకరల్, ట్యూన్, అవిసె గింజలు, చియా సీడ్స్, అవకాడో వంటి ఆహార పదార్థాల్లో ఒమేగా- 3 ఫ్యాటీ యాసిడ్స్ లభిస్తుంది.

బీట్‌రూట్.. బీట్‌రూట్‌లో నైట్రేట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి, అథ్లెటిక్ పనితీరును మెరుగుపరుస్తాయి. అంతకు మించి, బీట్‌రూట్‌లో బీటైన్ అనే పదార్థం ఉంటుంది. ఇది శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. తద్వారా లివర్ పనితీరును మెరుగుపరుస్తాయి.

వాల్‌నట్స్.. వాల్‌నట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు, అమైనో యాసిడ్స్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే వాల్‌నట్స్ శరీరంలో వాపును తగ్గిస్తాయి. ఇవి లివర్ డిటాక్స్ పనితీరుకు సహాయపడతాయి. మీ లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. ప్రతిరోజూ వాల్‌నట్స్ తీసుకోండి.

# నీటితో తలస్నానం చేస్తే చుండ్రు తగ్గి జుట్టు పెరుగుతుందట..




చుండ్రు.. ఈ సమస్యతో చాలా మంది బాధపడతారు. ఈ సమస్య వచ్చిదంటే చాలు జుట్టు బలహీనమవ్వడమే కాకుండా రాలుతుంటుంది. స్కాల్ప్ ఇన్ఫెక్షన్‌కి కారణమవుతుంది. మరి చుండ్రుని దూరం చేయాలంటే ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం.

చుండ్రు చాలా చిరాకుగా ఉంటుంది. తలలో ఎక్కువగా దురద ఉంటుంది. దీని వల్ల జుట్టు పాడవుతుంది. అంతేనా, జుట్ట రాలడం దగ్గర్నుంచి ఇన్ఫెక్షన్ కూడా వస్తుంది. ఇలాంటి సమస్యల నుంచి బయటపడాలంటే కొన్ని ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి. అందులో భాగంగా ఇంట్లోనే దొరికే కొన్ని పదార్థాలతో చుండ్రుని దూరం చేయొచ్చు. అదెలానో చూద్దాం.

కరివేపాకు నీరు.. కరివేపాకు జుట్టు పెరుగుదలకి, జుట్టు నెరసిపోకుండా హెల్ప్ చేస్తుంది. నూనెలో కరివేపాకు వేసి వేడి చేసి ఆ నూనెని జుట్టుకి అప్లై చేయండి. దీని వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. కరివేపాకు నీరు వాడడం వల్ల చుండ్రుని కూడా దూరం చేస్తుంది. కరివేపాకు రసంలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చుండ్రుని దూరం చేస్తాయి.



పసుపు నీరు.. పసుపులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. పసుపు నీటితో తలని కడిగితే మీ జుట్టుకి లాభాలు ఉన్నాయి. ఇది చుండ్రుని పోగొట్టడంలో హెల్ప్ చేస్తుంది. పచ్చి పసుపుని గ్రైండ్ చేసి నీటిలో వేసి మరిగించి ఆ నీటితో తలని కడగండి.

నిమ్మరసం.. నిమ్మకాయ సహజంగానే చుండ్రుని దూరం చేస్తుంది. నిమ్మరసం చుండ్రుకి ఉపయోగపడుతుంది. ఎందుకంటే, ఇది చుండ్రుకి కారణమయ్యే ఫంగస్‌ని పాడు చేస్తుంది. తలలో నూనె ఉత్పత్తిని తగ్గిస్తుంది.



వేప నీరు.. ఇన్ఫెక్షన్, అలర్జీలను దూరం చేయడంలో వేప అద్భుతంగా పనిచేస్తుంది. వేప నీరు చుండ్రుని పోగొడుతుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇది జుట్టు మూలాల్లో పేరుకుపోయిన దుమ్ముని దూరం చేసి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. తలస్నానం చేసేటప్పుడు ఏదైనా షాంపూ వాడితే మంచిది.



మెంతి నీరు... జుట్టుని మెంతి నీటితో కడిగితే చుండ్రు తగ్గుతుంది. అంతేకాకుండా, జుట్టు బలంగా, పొడుగ్గా పెరుగుతుంది. మెంతులని రాత్రంతా నీటిలో నానబెట్టి పేస్టులా చేయాలి. తర్వాత పేస్టుని జుట్టుకి రాస్తే బలంగా మారడంతో పాటు చుండ్రు దూరమవుతుంది.

# నా కుటుంబాన్ని నిలబెట్టారు సార్'..



తేజ సజ్జా, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మిరాయ్' సినిమా శుక్రవారం వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా రిలీజ్ అయింది. ప్రమోషనల్ కంటెంట్ తోనే అందరి దృష్టిని ఆకర్షించిన ఈ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ మూవీ.. తొలి రోజే పాజిటివ్ టాక్ తో బాక్సాఫీస్ దగ్గర సత్తా చాటింది. ఫస్ట్ డే ప్రపంచ వ్యాప్తంగా రూ.27 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టినట్లు మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ నేపథ్యంలో చిత్ర బృందం నిర్వహించిన సక్సెస్ మీట్ లో మంచు మనోజ్ ఎమోషనల్ అయ్యారు.

మంచు మనోజ్ మాట్లాడుతూ.. "ఒక సక్సెస్ వేదిక మీద నిలబడినందుకు ఈరోజు నాకు చాలా హ్యాపీగా ఉంది. దాదాపు 10 – 12 ఏళ్ల తర్వాత నా ఫోన్ ఇలా మోగుతుంది. అందుకు డైరెక్టర్ కార్తీక్ కి థాంక్యూ. ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్ చెప్పినట్టు ఈ సినిమా అందరికీ చాలా ఇంపార్టెంట్. కాకపోతే వాళ్ళందరూ సినిమాల మీద సినిమా తీస్తున్నారు. నాకు నిన్నటి నుంచి అందరూ విషెస్ చెబుతుంటే నాకు కలలాగే ఉంది. దాన్ని తీసుకోడానికి నాకు టైం పట్టింది. కార్తీక్ ఏం ఆలోచించి ఈ కథ రాశారో, నాకోసం ఓ పాత్ర రాసుకొని నన్ను అడిగారు. అందుకు ఎన్ని జన్మలు ఎత్తినా అతనికి రుణబడి ఉంటాను" అని అన్నారు.

"అన్నా.. మిరాయ్ సినిమా నిన్ను ఎక్కడికో తీసుకెళ్తుంది' అని కార్తీక్ చెబుతూ ఉండేవాడు. ఇది చాలండి అని అప్పుడే చెప్పాను. నేను ఎప్పుడు ఏదో కొత్తగా ట్రై చేయాలని వెతుకుంటుంటాను. అంతకముందు సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా, ఎక్కడ కలిసినా 'అన్నా.. సినిమా ఎప్పుడు? కంబ్యాక్ ఇవ్వు మేము చూసుకుంటాం. నీకు హిట్ పడాలి. కంబ్యాక్ ఇవ్వు' అని అడుగుతుండేవారు. కంబ్యాక్ ఎప్పుడు అని అడిగినప్పుడల్లా 'వస్తున్నాను తమ్ముడు.. త్వరలో చేస్తాను' అని చెప్పేవాడిని. బయటికి ధైర్యంగా మాట్లాడుతున్నా, లోపల మాత్రం తెలియని భయం ఎప్పుడూ ఉండేది. చాలా సినిమాలు దగ్గర వరకు వచ్చి దూరమైపోతున్నాయి. అనుకుంది ఒకటయితే జరిగేది ఇంకొకటి. ఇలాంటి పరిస్థితుల్లో, సినిమాలు చేయకుండా ఏం చేయాలి అని ఆలోచిస్తున్న టైంలో కార్తీక్, తేజ, విశ్వప్రసాద్ నన్ను నమ్మి ఈ సినిమా చేశారు"

"కార్తీక్ లాంటి ఒక డైరెక్టర్ ని టెక్నీషియన్ నా లైఫ్ లో చూడలేదు. నేను దగ్గర నుంచి చూశాను. కార్తీక్.. నన్ను మాత్రమే నిలబెట్టలేదు.. నన్నూ నా కుటుంబాన్ని నిలబెట్టారు సార్. ఎప్పుడూ నాకు తెలియని ఒక భయం ఉండేది. ఇన్ని రోజులు ఎక్కడా చెప్పలేదు. నేను పెరిగినట్లుగా నా పిల్లల్ని పెంచగలుగుతానా? అలా చూసుకోగలుగుతానా? అని రోజూ నాకు ఒక చిన్న భయం ఉండేది. నాలో ఆ భయాన్ని చంపేశారు కార్తీక్ సార్. థాంక్యూ సో మచ్. నిజంగా దర్శకుడు చాలా కష్టపడ్డారు. మధ్యలో ఆయన డైరెక్టర్ గా ఒక సినిమా చేస్తే, దానికి మిక్స్ రివ్యూస్ వచ్చాయి. ఎన్ని కామెంట్స్ వచ్చినా లెక్క చేయకుండా అదే టీంతో సినిమా చేశారు. దానికి నిర్మాత విశ్వప్రసాద్ సపోర్ట్ చేస్తూ, దాని కంటే పెద్ద సినిమా చేయడం నిజంగా గ్రేట్. ఎంతో పెద్ద గుండె ఉంటే తప్ప అలా చేయరు" అంటూ మనోజ్ ఎమోషనల్ గా మాట్లాడారు.

# నాకు బట్టలు వేయడమేంటి

కామెడీ వీడియోలతో క్రేజ్ సంపాదిం చుకున్న యూట్యూబర్ మౌళి తనూజ్.. ౘ90స్ అనే వెబ్ సిరీస్ తో నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇప్పుడు 'లిటిల్ హార్ట్స్' సినిమాతో హీరోగా ప్రేక్షకులను పలకరించాడు. బిగ్ స్క్రీన్ మీద ఎంట్రీ ఇస్తూనే బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకున్నాడు. దీంతో మౌళి ఒక్కసారిగా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిపోయాడు. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు అతన్ని ప్రశంసిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. మరికొందరు నేరుగా మౌళికి ఫోన్ చేసి కంగ్రాట్స్ చెప్పారు. తాజాగా హీరో విజయ్ దేవరకొండ ఈ మూవీ టీమ్ ని స్వయంగా తన ఇంటికి ఇన్వైట్ చేసి మరీ అభినందించారు.

ఇటీవల 'లిటిల్ హార్ట్స్' సినిమా చూసిన విజయ్ దేవరకొండ చిత్రాన్ని బృందాన్ని అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. మూవీ ఘన విజయం సాధించడంతో, వారిని తన ఇంటికి పిలిచి శుభాకాంక్షలు తెలిపారు. విజయ్ ను కలిసిన వారిలో హీరో మౌళి తనూజ్, కమెడియన్ జయకృష్ణ, డైరెక్టర్ సాయి మార్తాండ్, డీవోపీ సూర్య బాలాజీ, మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి, ఇతర టీమ్ మెంబర్స్ ఉన్నారు. విజయ్ దేవరకొండకు కృతజ్ఞతలు చెబుతూ.. మౌళి ఈ ఫోటోలను ట్విట్టర్ ఎక్స్ లో పోస్ట్ చేశాడు. సోదరుడిలా విజయ్ దేవరకొండ తమపై చూపించిన ప్రేమ, ఆయన చెప్పిన మాటల్ని ఎప్పటికీ మర్చిపోలేమని మౌళి పేర్కొన్నాడు. ఈ సందర్భంగా ఓ ఇంట్రెస్టింగ్ వీడియోని పంచుకున్నాడు. ఇందులో 'లిటిల్ హార్ట్స్' బృందం విజయ్ ఇంటికి వెళ్లడం, ఆయనతో సరదాగా మాట్లాడటం వంటివి చూపించారు. అంతేకాదు దూరం నుంచి విజయ్ దేవరకొండ ఇంటిని చూపిస్తూ, తనను ఇంటికి బిర్యానీ తినడానికి రమ్మంటున్నాడని 2 ఏళ్ల క్రితం నాటి ఓ వీడియో క్లిప్ ని మౌళి జత చేశాడు. అప్పట్లో కామెడీ కోసం విజయ్ దేవరకొండ తనను బిర్యానీ తినడానికి ఇంటికి ఇన్వైట్ చేశాడని చెప్పగా.. సరిగ్గా రెండేళ్ల తర్వాత నిజంగానే ఈ సీన్ రిపీట్ అవడంతో మౌళి ఉబ్బితబ్బిబ్బవుతున్నాడు. విజయ్ స్వయంగా తనకు స్టైలింగ్ చేయడం ఏంటంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు.



"వారంలో అంతా మారిపోయింది. విజయ్ దేవరకొండ అన్న పర్సనల్ గా నాకు స్టైలింగ్ చేస్తాడని నా జీవితంలో ఎప్పుడూ ఊహించలేదు. లవ్ యు అన్నా. 'లిటిల్ హార్ట్స్' సినిమాకి సపోర్ట్ చేసిందనుకు ధన్యవాదాలు. 'రౌడీ' అవుట్ ఫిట్స్ బాగా నచ్చాయి" అని మౌళి రాసుకొచ్చాడు.

మౌళి షేర్ చేసిన వీడియోలో విజయ్ స్వయంగా మౌళి షర్ట్ సరిచేయడం, హ్యాండ్స్ ఫోల్డ్ చేయడం కనిపిస్తుంది. "విజయ్ దేవరకొండన్న నాకు బట్టలు వేయడమేంటి?.. వాట్ ఈజ్ దిస్?" అని మౌళి సంతోషంతో అంటాడు. చివర్లో వాళ్లకి నచ్చిన బట్టలు ప్యాక్ చేయండి అని విజయ్ అంటే.. మౌళి వాటి కాస్ట్ ఎంత ఉంటుందో అని రేట్ ట్యాగ్స్ చెక్ చేయగా, 'బిల్ ఏమి వేయడం లేదులేరా' అంటూ విజయ్ నవ్వించారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇది కదా నిజమైన సక్సెస్ అంటే అని నెటిజన్లు మౌళిని ప్రశంసిస్తున్నారు.

# మళ్లీ నిరాశే..


'అల్లుడు శ్రీను'తో పుష్కరం క్రితమే హీరోగా ఎంట్రీ ఇచ్చినా ఇండస్ట్రీలో నిలదొక్కుకునేందుకు దండయాత్ర చేస్తూనే ఉన్నాడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్. ఇటీవలే 'భైరవం'తో నిరాశ పరిచిన ఆయన తాజాగా ' కిష్కింధపురి 'తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఈసారి ఎలాగైనా హిట్టు కొట్టాలన్న ఆశతో హారర్ థ్రిల్లర్ జోనర్‌ని సెలక్ట్ చేసుకున్న బెల్లంకొండ ఈ మూవీపై భారీ ఆశలు పెట్టుకున్నాడు. ఊహించినట్లుగానే టీజర్, ట్రైలర్‌లకి మంచి రెస్పాన్స్ రావడంతో ఈసారి బెల్లంకొండ శ్రీనివాస్‌కి హిట్టు పక్కా అని అందరూ ఫిక్స్ అయిపోయారు. థియేటర్లలోకి వెళ్లిన 10 నిమిషాల తర్వాత ప్రేక్షకులు ఫోన్ పట్టుకుంటే తాను ఇండస్ట్రీ నుంచి వెళ్లిపోతానని శ్రీనివాస్ ఇంటర్వ్యూలో చెప్పడం చూస్తే సినిమాపై ఆయనకున్న నమ్మకాన్ని తెలియజేసింది. షైన్ స్క్రీన్ బ్యానర్‌పై నిర్మాత సాహు గారపాటి నిర్మించిన ఈ చిత్రానికి 'చావు కబురు' చల్లగా మూవీ డైరెక్టర్ కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వం వహించారు. శుక్రవారం థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీ మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. స్టోరీ బాగానే ఉన్నా దాన్ని నడిపించడంతో డైరెక్టర్ ఫెయిల్ అయ్యాడని, చివర్లో అనుపమ పరమేశ్వరన్ దెయ్యంగా మారే సీన్ తప్ప సినిమా మొత్తం బోర్‌గా ఉందని రివ్యూలు వచ్చాయి. అదేరోజు విడుదలైన 'మిరాయ్' బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకోవడం కూడా ఈ చిత్రానికి మైనస్‌గా మారింది.

టాక్‌కి తగినట్లుగానే 'కిష్కింధపురి'కి కలెక్షన్లు అంతంత మాత్రంగానే వచ్చాయి. తొలిరోజు రూ.4 కోట్ల గ్రాస్, రూ.2.5 కోట్ల నెట్ కలెక్షన్లు వచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో నిర్మాతకి 40శాతం అంటే రూ.కోటి 60లక్షలు మాత్రమే వచ్చాయి. అయితే శని, ఆదివారాల్లో ఈ కలెక్షన్లు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మార్కెట్లో ప్రస్తుం మిరాయ్, కిష్కింధపురి తప్ప వేరే



సినిమాలు లేకపోవడం కలిసొచ్చేలా ఉంది. నటీనటులు, టెక్నీషియన్స్ రెమ్యునరేషన్, నిర్మాణం, ప్రమోషన్లు కలుపుకొని ఈ చిత్రానికి సుమారు రూ12 కోట్ల వరకు బడ్జెట్ అయినట్లు తెలుస్తోంది. టీజర్, ట్రైలర్‌కి మంచి రెస్పాన్స్ రావడంతో బిజినెస్ బాగానే జరిగింది. సినిమా మొత్తంగా రూ.25 కోట్ల గ్రాస్ వసూలు చేస్తే హిట్ జాబితాలో చేరుతుంది. అయితే తొలి రోజే కలెక్షన్లు నిరాశ పరచగా.. మిగతా రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# తేజ కెరీర్లోనే హయ్యస్ట్ కలెక్షన్లు



ఎంతోకాలంగా ప్రేక్షకుల్ని ఊరిస్తూ వస్తోన్న డైవోషనల్ ఫాంటసీ అడ్వంచర్ మూవీ శుక్రవారం (సెప్టెంబర్ 12) థియేటర్లలో అడుగుపెట్టింది. ప్రీమియర్స్‌తోనే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం తొలిరోజు ముగిసేసరికి బ్లాక్‌బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. సినిమాటోగ్రాఫర్ నుంచి డైరెక్టర్‌గా మారిన కార్తీక్ ఘట్టమనేని ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించాడని ప్రశంసలు వస్తున్నాయి. ఇక సూపర్ యోధగా తేజ సజ్జా పోరాటాలు, బ్లాక్‌స్వార్డ్‌గా మంచు మనోజ్ విలనిజం, శ్రియ, రితికా నాయక్ నటన బాగుందని, అన్నింటికీ కంటే ముఖ్యంగా వీఎఫ్ఎక్స్ వర్క్ అదిరిపోయిందని టాక్ వినిపిస్తోంది రామ్‌గోపాల్ వర్మ లాంటి వారైతే ఈ చిత్రం రూ.వెయ్యి కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమంటూ ఆశాకానికెత్తేస్తున్నారు.

ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉండటంతో అందుకు తగినట్లుగా అడ్వాన్స్ బుకింగ్స్‌లో జోరు చూపించింది. 'హనుమాన్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత తేజ సజ్జా నుంచి వస్తోన్న చిత్రం కావడంతో అందరి కళ్లు దీనిపైనే ఉన్నాయి. ' మిరాయ్ ' చిత్రం తొలిరోజు ఇండియా వైడ్‌లో రూ.12 కోట్ల నెట్ వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించారు. ఇది తేజకి కెరీర్ హయ్యస్ట్ ఫిగర్స్ కావడం విశేషం. గతంలో వచ్చిన 'హనుమాన్' తొలిరోజు ఇండియాలో రూ.8 కోట్ల నెట్ వసూలు చేసింది. సాక్నిల్క్ వెబ్‌సైట్ ప్రకారం.. 'మిరాయ్ చిత్రానికి శుక్రవారం తెలుగులో 68.59 శాతం, హిందీలో రూ.10.86 శాతం ఆక్యుపెన్సీ నమోదైంది. హిందీలో మార్నింగ్ షోలకు మరీ దారుణంగా 5.5 శాతం ఆక్యుపెన్సీ నమోదు కాగా.. పాజిటివ్ టాక్ రావడంతో సెకండ్ షోకి ఏకంగా 17 శాతానికి పెరగడం విశేషం. ఈ చిత్రం తెలుగులో రూ. 10.6 కోట్లు, హిందీలో రూ.1.25 కోట్లు, తమిళంలో రూ.5లక్షలు, మలయాళంలో రూ.5లక్షలు, కన్నడంలో రూ.5లక్షల నెట్ వసూళ్లు రాబట్టనట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. ఓవరాల్‌గా చూసుకుంటే ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం తొలిరోజు రూ.23–25 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు తెలుస్తోంది. నార్త్ అమెరికాలో తొలిరోజు రూ.7లక్షల డాలర్ల గ్రాస్ వసూలు చేసినట్లు మేకర్స్ అఫిషియల్ పోస్టర్ రిలీజ్ చేశారు.

కేవలం రూ.50 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రం ప్రేక్షకులతోనే కాకుండా విమర్శకులతో సైతం ప్రశంసలు అందుకుంటోంది. ముఖ్యంగా వీఎఫ్ఎక్స్ షాట్స్‌కి ఆడియన్స్ ఫిదా అయిపోతున్నారు. ఓ భారీ పక్షి కనిపించే సీన్స్‌కి అయితే విజిల్స్‌తో థియేటర్లు మార్మోగిపోతున్నాయి. తక్కువ బడ్జెట్‌తో ఇంత క్వాలిటీ అవుట్‌పుట్ ఇవ్వడం మామూలు విషయం కాదని, భారీ బడ్జెట్ చిత్రాలు తీసే దర్శక నిర్మాతలు, హీరోలు 'మిరాయ్' చూసి పాఠం నేర్చుకోవాలని ప్రేక్షకులు హితవు పలుకుతున్నారు. ఈ దూకుడు చూస్తుంటే ఫస్ట్ వీకెండ్‌లోనే బడ్జెట్ రికవరీ చేసేసి సోమవారం నుంచి లాభాల్లోకి వెళ్లేలా కనిపిస్తోంది. ఈ చిత్రంలో పాటే రిలీజైన 'కిష్కింధపురి' కూడా పాజిటివ్ టాక్ తెచ్చుకోవడంతో తెలుగు సినీ ఇండస్ట్రీలో చాలారోజుల తర్వాత పండగ వాతావరణం కనిపిస్తోంది. సెప్టెంబర్ 25న 'ఓజీ' వచ్చేవరకు మరే పెద్ద సినిమాలు లేకపోవడంతో ఈ రెండు చిత్రాలు రెండు వారాల బాక్సాఫీస్‌ని దున్నేసుకునే అవకాశం దక్కింది.

# బాహుబలి 2 రికార్డు బ్రేక్



సినిమాలో భారీ హంగులు, స్టార్ క్యాస్టింగ్ లేకపోయినా కంటెంట్ ఉంటే చాలు హిట్ చేస్తామని ఇటీవల కాలంలో ప్రేక్షకులు చాలాసార్లు నిరూపించారు. హీరో హీరోయిన్లు తెలియకపోయినా కథ నచ్చితే చాలు ఆడియన్స్ నెత్తిన పెట్టుకుంటున్నారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ ఇటీవల వచ్చిన ' లోక చాప్టర్ 1 చంద్ర ' (తెలుగులో ' కొత్తలోక '). కేవలం రూ.30 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించిన చిత్రం రెండు వారాలు ముగిసేసరికే రూ.200 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇందులో మలయాళ బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ అద్భుత శక్తులున్న యువతిగా కనిపించింది. హలో, చిత్రలహరి, రణరంగం చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ భామ ఇక్కడ పెద్దగా పేరు తెచ్చుకోలేకపోయింది. మలయాళ చిత్రం 'ఆంటోనీ'లో బాక్సర్‌గా కనిపించి మెప్పించింది. ఈ మూవీ తెలుగు వెర్షన్ ఓటీటీలో హిట్ అయింది. ఇండియాలోనే తొలి సూపర్ ఉమెన్ మూవీగా తెరకెక్కిన 'లోక చాప్టర్ 1 : చంద్ర' సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు క్రియేట్ చేస్తోంది. రిలీజైన 15 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్లు దాటిన ఈ చిత్రంలో మలయాళంలో అరుదైన రికార్డు క్రియేట్ చేసింది. రాజమౌళి, ప్రభాస్ కాంబినేషన్లో వచ్చిన 'బాహుబలి 2' కేరళలో రూ.73 కోట్లు వసూలు చేసింది. తాజాగా 'లోక చాప్టర్ 1: చంద్ర' మూవీ 15 రోజుల్లోనే మలయాళంలో 74.7 కోట్లు వసూలు చేసి 'బాహుబలి 2' రికార్డును దాటేసింది. సినిమాలో కంటెంట్ బలంగా ఉండటంతో బలమైన మౌత్ టాక్ సొంతం చేసుకుని భారీ కలెక్షన్లతో దూసుకుపోతోంది. 15వ రోజు కూడా ఈ చిత్రం రూ.3.85 కోట్లు రాబట్టిందంటే సినిమాకి ఎంతంటి ఆదరణ దక్కుతుందో అర్థం చేసుకోవచ్చు. కేరళలో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాల జాబితాలో ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉన్న ఈ మూవీ నంబర్‌వన్ స్థానమే లక్ష్యంగా దూసుకుపోతోంది.

ప్రముఖ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మాతగా వేఫేరర్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మించిన ఈ చిత్రానికి డామినిక్ అరుణ్ దర్శకత్వం వహించారు. ప్రేమ, శక్తి, త్యాగం వంటి అంశాలను ఈ ఫాంటసీ డ్రామాలో అద్భుతంగా చూపించాడు డైరెక్టర్. తండ్రి కనిపించకపోవడంతో తన అసాధరణ శక్తులను కనుగొనే 'చంద్ర' పాత్రలో కళ్యాణి ప్రియదర్శన్ నటన విమర్శకుల ప్రశంసలు అందుకుంది. శాంతి బాలచంద్రన్ అందించిన స్క్రీన్‌ప్లే ఈ చిత్రానికి ప్రాణంగా నిలిచింది. సంప్రదాయ జానపద కథలను, ఆధునిక సూపర్ హీరో ఎలిమెంట్స్‌ని కలిపి తెరకెక్కిన ఈ చిత్రంలో కళ్యాణి ప్రియదర్శన్‌తో పాటు, నాస్లెన్, శాండీ, అరుణ్ కురియన్, చందు సలీంకుమార్ తదితరులు కీలకపాత్రల్లో నటించారు.

# ఆ స్టార్ హీరోతో నటించాలని ఉంది..



విశ్వక్‌సేన్‌తో 'అశోక వనంలో అర్జున కళ్యాణం' చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది ఢిల్లీ బ్యూటీ రితికా నాయక్ . ఆ తర్వాత 'హాయ్ నాన్న'తో చిన్న పాత్రతో మెరిసి ' మిరాయ్ 'తో ఛాన్స్ దక్కించుకుంది. తేజా సజ్జా హీరోగా నటించిన ఈ చిత్రం శుక్రవారం విడుదలై బ్లాక్‌బస్టర్ టాక్ సొంతం చేసుకోవడంతో హీరోయిన్ రితికా నాయక్ ట్రెండ్‌లోకి వచ్చింది. దీంతో ఆమె కోసం నెటిజన్లు సెర్చ్ చేస్తున్నారు. ఫాంటసీ అడ్వంచర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో కీలక పాత్రలో నటించడంతో ఆమెకు అవకాశాలు క్యూ కట్టడం ఖాయమని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇందులో హీరోతో రొమాన్స్ చేయడానికి వీల్లేకుండా పోయింది. మరోవైపు యూట్యూబ్‌లో ట్రెండ్ అయిన 'వైబ్ ఉంది బేబీ' సాంగ్ సినిమాలో కట్ చేయడంతో ఆమెతో పాటు ఆడియన్స్ కూడా ఫీలవుతున్నారు. ప్రస్తుతం ఈ బ్యూటీ వరుణ్ తేజ్ సరసన ఓ చిత్రంలో నటిస్తోంది. కొరియన్ హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రం వరుణ్ తేజ్‌కి 15వ సినిమా కావడం విశేషం. దీంతో పాటు తమిళ బైలింగ్యువల్ ' 'నాకు అల్లు అర్జున్ అంటే చాలా ఇష్టం. నేను ఆయన ఫ్యాన్‌ని. తనతో నటించాలని ఎంతో ఆశగా ఉంది. అది హీరోయిన్‌గా అయినా సరే.. చిన్న పాత్ర అయినా సరే. బన్నీతో స్క్రీన్ షేర్ చేసుకోవాలనేది నా కోరిక. అలాంటి అవకాశమొస్తే అస్సలు వదులుకోను' అంటూ తన మనసులోని మాట బయటపెట్టేసింది ఈ బ్యూటీ. దీంతో అప్పుడే నెటిజన్లు బన్నీ, రితికా కాంబోని ఊహించేసుకుంటూ పోస్టులు పెట్టేస్తున్నారు. 'మిరాయ్' బ్లాక్‌బస్టర్ హిట్‌ని ఖాతాలో వేసుకున్న రితికా అందంతో పాటు అభినయంలో కూడా మంచి మార్కులే కొట్టేసింది. అసలు 'అశోకవనంలో అర్జున కళ్యాణం'లో ఈమెను చూసి చాలామంది అచ్చ తెలుగు అమ్మాయేమో అని అనుకున్నారు. తన చిలిపితనం, అల్లరితో ఆ చిత్రంలో అంతలా ఆకట్టుకుంది. 'మిరాయ్' హిట్‌లో లక్కీ హీరోయిన్‌గా మారడంతో త్వరలోనే ఆమె కోరిక నెరవేరవచ్చని కొందరు అంటున్నారు. మొత్తంమీద ఈ బ్యూటీ పెద్ద ప్లానింగ్ మీదే ఉందని కామెంట్లు చేస్తున్నారు.

# ఓజీ అప్డేట్ ఇచ్చిన డీజే టిల్లు బ్యూటీ..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డైరెక్టర్ సుజీత్ కాంబినేషన్లో వస్తున్న 'ఓజీ' చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. దసరాకు విడుదల కానున్న ఈ సినిమాని డీవీవీ దానయ్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్స్, పోస్టర్లు ఫ్యాన్స్ ను విపరీతంగా ఆకట్టుకున్నాయి. విజయ దశమి కానుకగా సెప్టెంబర్ 25న ఈ గ్యాంగ్ స్టర్ డ్రామా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా 'డీజే టిల్లు' బ్యూటీ కీలక అప్డేట్ ఇచ్చింది.

'ఓజీ' సినిమా నుంచి ఇప్పటి వరకూ రిలీజ్ చేసిన ప్రమోషనల్ మెటీరియల్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. 'హంగ్రీ చీతా' బ్యాగ్రౌండ్ మ్యూజిక్.. 'ఫైర్ స్టార్మ్', 'సువ్వి సువ్వి' పాటలు ఆకట్టుకున్నాయి. ఈసారి విడుదల చేసే సాంగ్, వాటిని మించి ఉండాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఈ సినిమాలో ఒక ఐటెం సాంగ్ ఉంటుందని చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీంట్లో టాలీవుడ్ యంగ్ బ్యూటీ నేహా శెట్టి ఐటెం భామగా కనిపించనున్నారని, ఆమె ప్రత్యేక పాత్రలో కనిపించనుందని టాక్ వచ్చింది. ఈ విషయాన్ని తాజాగా నేహా కన్ఫార్మ్ చేసింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,